




www.jananinadam.com

Follow :

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక



**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను, సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



సంపుటి: 1 సంచిక: 287 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శుక్రు వారం 30-05- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00




## ట్రంప్‌కు షాక్..!

### డోజ్ నుంచి తప్పుకున్న

# ఎలాన్ మస్క్

2వ పేజీలో...

వాషింగ్టన్: అనుకున్నదే జరిగింది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై అసంతృప్తితో రగిలిపోతున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ డోజ్ నుంచి తప్పుకున్నారు. ట్రంప్ పాలకవర్గం నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సామాజిన మాధ్యమం ఎక్స్‌లో ప్రకటన చేశారు. 'అమెరికా ప్రభుత్వంలో ప్రత్యేక గవర్నమెంట్ ఉద్యోగిగా తన షెడ్యూల్ ముగిసింది. ప్రభుత్వంలో వృథా ఖర్చులు తగ్గించేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు ఆయన ధన్యవాదాలు.



2వ పేజీలో...

# ఆపరేషన్ సిందూర్ ఇంకా

**పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం : ప్రధాని మోదీ**



2వ పేజీలో...

### నాకు అంతకంటే ముఖ్యమైన

# పనులు ఉన్నాయి

- ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వ చర్యలను కొనియాడిన శశిథరూర్
- పనామాలో ప్రసంగిస్తూ సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడుల ప్రస్తావన
- థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేతల తీవ్ర అభ్యంతరం
- తనపై విమర్శలను తోసిపుచ్చిన థరూర్.. వారికి వేరే పనులు లేవంటూ చురక

కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలి బుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు.



2వ పేజీలో...

### ముదిరి పాకాన పడ్డ

## కెసిఆర్ కుటుంబ

# రాజకీయాలు

- బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
- ఆయనను నడిపించే మొగోళ్లా మీరు
- కెసిఆర్ తప్ప మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
- కెసిఆర్‌కు నోటీసులు వచ్చినా స్పందించని నేతలు
- కావాలనే నిజామబాద్‌లో నన్ను ఓడించారు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు

**కెటిఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత**

హైదరాబాద్,మే29 : మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.



2వ పేజీలో...

### గిగ్ వర్కర్ల హక్కులకు

# కాంగ్రెస్ పెద్దపీట

- గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, న్యాయమైన ఒప్పందాలకు ఆర్డినెన్స్ హామీ
- రాజస్థాన్, కర్ణాటక బాటలో తెలంగాణ కూడా నడుస్తుందన్న రాహుల్
- ప్రతి రాష్ట్రంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టీకరణ

**కర్ణాటక ఆర్డినెన్స్‌పై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు**



2వ పేజీలో...

### ఫోన్ ట్యాప్ కేసులో

## సుప్రీం కీలక

# ఆదేశాలు

**మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే**
**మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం**

న్యూఢిల్లీ,మే29 : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్నప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది.




4వ పేజీలో...

### ప్రజల్లోకి విస్తృతంగా

# సంక్షేమ కార్యక్రమాలు

**రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ**
**ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు**
**ఎప్పడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు**
**అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి**



**రాజ్ నాథ్ సింగ్**

### పాక్ ఆక్రమిత కశ్మీర్

# మనదే..

**గ్రేట్ ఇండియా ఏర్పాటే లక్ష్యం**



## తరముకొస్తున్న రుతుపవనాలు

# ధాన్యం

మహబూబ్ నగర్, మే 29, : ఓవైపు తరముకొస్తున్న రుతుపవనాలు మరో వైపు హమాలీలు, లారీల కొరత అధి కారుల అలసత్వం వెరిసి రైతుల కష్టం వర్షార్పణమౌతోంది. పంట చేతికి వచ్చి పక్షం రోజులవుతున్నా ధాన్యాన్ని తూకం వేసి మిల్లర్లకు పం పాల్సిన అధికారులు హమాలీలు, లారీలు కొరత ఉందంటూ సాకులు చెప్తున్నారని రైతులు మండిపడుతు న్నారు.ఆయా కొనుగోలు కేంద్రాల్లో అప్పటికే తూకం వేసి లారీలను ఆయా మిల్లులకు తరలించినప్పటికీ మిల్లర్లు తరుగు, తేమ పేరుతో కొర్రీలు పెట్టి వాహనాల్లోని ధాన్యాన్ని దించుకోకపోవ డంతో కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత ఏర్పడుతోందని కొంతమంది అధికారులు సాకులు చెప్తున్నారు.గతంలోనే సేకరించిన ధాన్యాన్ని ఎఫ్సీఐకి బియ్యం తరలించకపోయినా మిల్లర్లతో కుమ్మకై అధికారులు కొందరు అవే మిల్లులకు మళ్లీ ధాన్యాన్ని కేటాయిస్తున్నారని ఇతర మిల్లర్లు ఆరోపిస్తున్నారు.

# డోజ్ నుంచి తప్పుకున్న ఎలాన్ మస్క్



డోజ్ మిషన్ భవిష్యత్తులో మరింత బలపడుతుంది' అంటూ ఎలాన్ మస్క్ ట్వీట్ చేశారు. గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపులో ఎలాన్ మస్క్ ప్రముఖ పాత్ర పోషించారు. భారీగా నిధులు సమకూర్చడంతోపాటు ప్రచార బాధ్యతలు కూడా పర్యవేక్షించారు. ఇందుకుగాను ట్రంప్ దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత మస్క్‌కు తన ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ వ్యయాలను తగ్గించడానికి ఉద్దేశించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ శాఖ బాధ్యతలను ఆయన చేతికిచ్చారు. దీంతో ఆయన ప్రభుత్వ శాఖల్లో భారీగా ఉద్యోగాల తొలగింపు చేపట్టడంతోపాటు వృధా ఖర్చులకు కత్తెర వేయడం ద్వారా ప్రభుత్వానికి భారీగా నిధులను మిగిల్చారు. అయితే ట్రంప్ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఓ బిల్లును మస్క్

మొదటిపేజీ తరువాయి...

వ్యతిరేకించారు. ఈ బిల్లుకు అధిక బడ్జెట్ కేటాయించాల్సి వస్తుండడం వల్ల.. ప్రభుత్వ ఖర్చులు తగ్గించాలనే డోజ్ ఆశయాలకు గండి కొడుతుందన్నారు. ఈ నిర్ణయంతో డోజ్ తీసుకున్న చర్యలు వృథా అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం గమనార్హం. కాగా.. అమెరికా చట్టాల ప్రకారం ఏ వ్యక్తికీ వరుసగా 130 రోజులకు మించి ఈ హోదాను ఇవ్వకూడదు. ఈ లెక్కల ప్రకారం మే 30తో మస్క్ గడువు పూర్తికానుంది. దీని ప్రకారమే మస్క్ తన బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయితే, మస్క్ వైదొలిగినప్పటికీ డోజ్ తన పనిని కొనసాగిస్తోందని ట్రంప్ గతంలోనే తెలిపారు. క్యాబినెట్ సెక్రటరీలు దీని బాధ్యతలు నిర్వహిస్తారని వెల్లడించారు. అయితే అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవమైన 2026 జూలై 4వ తేదీలోపు ఫెడరల్ బ్యూరోక్రసిని మొత్తం డోజ్ ప్రక్షాళన చేయాల్సి ఉంది. ఆ తర్వాత డోజ్ కాలపరిమితి దానికదే ముగియనుంది. మస్క్ తప్పుకోవడంతో డోజ్‌కు ట్రంప్ కొత్త సారథిని నియమిస్తారా లేదా ఆ వ్యవస్థను మొత్తమే రద్దు చేస్తారా అనే చూడాల్సి ఉంది.

# కల్లాల్లోనే ధాన్యం

మొదటిపేజీ తరువాయి...



మరికొన్ని అధికారులకు అనుకూలంగా ఉన్న మిల్లర్లకు అత్యధిక ధాన్యాన్ని కేటాయించడంతో రైతుల నుండి అడ్డగోలుగా దోచుకుంటు న్నారని ఆరోపణ లు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లతో కొంతమంది అధికారులు ప్రజాప్రతినిధులు లోపాయి కారి ఒప్పందాలు చేసుకొని వారికి అనుకూలంగానే అడుగులు వేస్తూ రైతులను మాత్రం నట్టేట ముంచుతున్నారని ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తీరా అమ్ముకో వడం కోసం కల్లాల వద్ద ధాన్యాన్ని కాపాడుకునేందుకు రక్షణగా కాపలా కాయవలసిన పరిస్థితి ఏర్పడిందని రైతులు మండిపడుతు న్నారు. కుటుంబం లోని పిల్లా జెల్లా అంతా కళ్ళల్లోనే ఉంటూ ఎండకు ఎండబెడుతూ వానకు తడవకుండా అనేక ఆపసోపాలకు గురవుతున్నా మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద సంబంధిత సిబ్బంది అధికారులు అలసత్వం వహించినట్లు జిల్లా కలెక్టర్ పర్యటనలో గుర్తించినప్పటికీ వారిపై చర్యలు తీసుకునేందుకు ఎందుకు జంకుతున్నారో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది. నిబంధనలను ఉల్లంఘించి రైతులు నష్టపోయే విధంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉన్నా నేరుగా కలెక్టర్ పర్యటించిన సందర్భాల్లో అధికారుల అలసత్వం గుర్తించినప్పటికీ పట్టించుకోకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా డబ్బులు ఆలస్యం అవుతుందని ఇతర పంట సాగు కోసం పనిచేసుకోలేక ఆయా బ్యాంకుల చుట్టూ అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 15 రోజులుగా ఆయా కల్లాల వద్ద వరి ధాన్యం ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉండడంతో ధాన్యం మొలకెత్తుతుందని రైతులు దిగులు పడుతున్న పరిస్థితి. ప్రస్తుతం ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద బీహార్ రాష్ట్రానికి చెందిన హమాలీలచే ధాన్యం తరలింపు చేస్తున్నారు ధాన్యం తరలింపు కోసం ఒప్పందం చేసుకున్న లారీ ఓనర్లు కూడా తక్కువ సంఖ్యలో లారీలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ వారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతుందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,04,712 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఆయా కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించగా 1,03,617 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఆయా రైస్ మిల్లర్లకు సరఫరా చేసినట్లు అధికారులు చెప్తున్నారు. ఇంకా 1,095 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కల్లాల్లోనే మగ్గుతోందని అధికారిక లెక్కలే చెప్తున్నాయి .కానీ అనధికారికంగా ఇప్పటికీ ఆయా రైతుల నుంచి కొనుగోలు చేయకుండా కళ్ళాల్లోనే మగ్గుతున్న ధాన్యం ఇంకా 50వేల మెట్రిక్ టన్నుల దాకా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# నాకు అంతకంటే ముఖ్యమైన పనులు ఉ

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రపంచస్థాయి ప్రచారంలో భాగంగా శశిథరూర్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. అమెరికా, పనామా పర్యటనల అనంతరం ఈ బృందం ప్రస్తుతం బొగోటాకు బయలుదేరింది. బుధవారం పనామా నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో శశిథరూర్ మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకునే ఉగ్రవాదులకు తాము తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం అర్థమైందని అన్నారు. "యూరీ దాడుల అనంతరం తొలిసారిగా నియంత్రణ రేఖ దాటి సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. పుల్వామా దాడి తర్వాత నియంత్రణ రేఖనే కాకుండా అంతర్జాతీయ సరిహద్దును కూడా దాటి బాలాకోట్‌లో ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేశాం. ఈసారి అంతకు మించి పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రాంతంలో తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్నాం" అని థరూర్ వివరించారు. థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఉదిత్ రాజ్ మాట్లాడుతూ, థరూర్ బీజేపీకి సూపర్ ప్రతినిధిగా మారి, మోదీ భజన చేస్తున్నారని ఆరోపించారు. పవన్ ఖేరా, జైరాం రమేశ్ కూడా థరూర్‌ను విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. యూపీఏ హయాంలోనూ అనేక సర్జికల్ దాడులు జరిగాయని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోను ఖేరా ట్యాగ్ చేశారు. ఈ విమర్శలపై శశిథరూర్ గురువారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. "పనామాలో కార్యక్రమాలు ముగించుకుని, ఆరు గంటల్లో కొలంబియాలోని బొగోటాకు బయల్దేరాల్సి ఉంది. అయినా కొందరు నాపై నిందలు వేస్తున్నారు. నేను ఉగ్రవాద దాడులపై ప్రతీకార చర్యల గురించే స్పష్టంగా మాట్లాడాను తప్ప, గత యుద్ధాల గురించి కాదు. నా వ్యాఖ్యలను వక్రీకరించేవారికి, ట్రోల్ చేసేవారికి ఇదే నా సమాధానం. నాకు ఇంతకంటే ముఖ్యమైన పనులున్నాయి" అని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు..

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్దువార్ లో ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. 'బెంగాల్ గడ్డ నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నా.. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. పాకిస్థాన్‌ను ఇప్పటికే దాని సొంత గడ్డపై మూడు సార్లు దాడులు చేశాం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుంది. భారతీయ మహిళల గౌరవాన్ని అవమానించిన ఉగ్రవాదులపై దేశ సాయుధ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. ఉగ్రవాదులు మన సోదరీమణుల సింధూరాన్ని తుడిచివేశారు. మన సైన్యం సింధూరం శక్తిని వారికి తెలిసేలా చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్ జీరో-టాలరెన్స్ విధానాన్ని అవలంభించింది. పాక్ ఎన్నడూ ఊహించని సరిహద్దు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. వారి భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ మూడుసార్లు దాడులు చేశాం. ఆపరేషన్ సిందూర్‌తో.. భారత్‌పై దాడి చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రపంచానికి చాటిచెప్పాం. ఈ విషయాన్ని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

# గిగ్ వర్కర్ల హక్కులకు కాంగ్రెస్ పెద్దపీట

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ,: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల (ఆన్‌లైన్ వేదికల ద్వారా పనిచేసేవారు) హక్కులు, సంక్షేమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ కార్మికులు తనతో పంచుకున్న ఆవేదనను ఆయన గుర్తుచేసుకున్నారు. "మాకు రేటింగ్ కాదు, హక్కులు కావాలి. మేము మనుషులమే కానీ, బానిసలం కాదు" అని వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తన మదిలో బలంగా నాటుకుపోయాయని రాహుల్ గాంధీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు, గౌరవం, భద్రతకు హామీ ఇస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రాత్మక ముందడుగు అని రాహుల్ ప్రశంసించారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని గిగ్ కార్మికులు మనకు ఆహారం, నిత్యావసర వస్తువులు చేరవేస్తారని ఆయన అన్నారు. అయినప్పటికీ, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎలాంటి వివరణ లేకుండా యాప్‌ల నుంచి వారిని బ్లాక్ చేయడం, అనారోగ్యానికి గురైతే సెలవులు కూడా మంజూరు కాకపోవడం, వారికి చెల్లించే మొత్తాలు పారదర్శకత లేని అల్గోరిథమ్‌ల ద్వారా నిర్ణయించబడటం వంటివి గిగ్ వర్కర్ల ప్రధాన సమస్యలని ఆయన వివరించారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్డినెన్స్ ఈ పరిస్థితులను మార్చనుందని రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆర్డినెన్స్ ద్వారా గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, న్యాయమైన ఒప్పందాలు, చెల్లింపుల విషయంలో అల్గోరిథమిక్ పారదర్శకత, ఏకపక్షంగా యాప్‌ల నుంచి తొలగించకుండా రక్షణ వంటివి లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీ అనేది ప్రజలకు సేవ చేసేదిగా ఉండాలని, ఈ విషయంలో రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు మార్గదర్శకంగా నిలిచాయని రాహుల్ అన్నారు. త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే బాటలో పయనిస్తుందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫామ్ ఆధారిత పనులు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నప్పటికీ, అవి పని సంబంధాలను పునర్నిర్మిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల హక్కులే కేంద్రంగా ఈ వ్యవస్థలు ఉండాలని, ఈ విధానాన్ని ప్రతి రాష్ట్రానికి విస్తరిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

# పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదే..

మొదటిపేజీ తరువాయి...

న్యూ ఢిల్లీ : పాక్ ఆక్రమిత కశ్మీర్ మనదేనని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. అక్కడి ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అతి త్వరలో పీవోకేను స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఢిల్లీలో నేడు జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు మన కుటుంబసభ్యులు అని రాజ్‌నాథ్ తెలిపారు. భౌగోళికంగా వేరు పడిన వారు ఎప్పటికైనా ఇండియాలో కలుస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ చాలా బలంగా ఉందన్నారు. పీవోకేలోని చాలా మంది ప్రజలు ఇండియాలో కలవాలని కోరుకుంటున్నారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. కొంతమంది మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారని ఆయన వివరించారు. పీవోకే ప్రజలు ఏదో ఒక రోజు భారత్‌లో ఏకమవుతారని.. ఆ రోజు ఎంతో దూరంలో లేదన్నారు. పీవోకే దానంతట అదే వస్తుందని.. అక్కడున్న వారికి ఇండియాతో దృఢమైన బంధాలు ఉన్నాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. పీవోకేలోని మెజారిటీ ప్రజలు భారత్‌లో కలవాలని కోరుకుంటున్నారని.. కొందరు మాత్రమే తప్పుదారి పట్టారని చెప్పుకొచ్చారు. మనం ఏదైనా చేయగలమని.. అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా అవసరమని స్పష్టం చేశారు రాజ్‌నాథ్. మేకిన్ ఇండియా ఆవశ్యకత ఏంటో ఆపరేషన్ సిందూర్‌తో అందరూ గ్రహించారని వ్యాఖ్యానించారు.

## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి...

అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటు-ంది.

# ముదిరి పాకాన పడ్డ కెసిఆర్ కుటుంబ రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి...

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు. తాను అసలే మంచి దాన్ని కాదని.. తాను నోరు విప్పితే తట్టుకోలేరంటూ బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేయకుండా.. ట్విట్టర్‌లో మెసేజ్‌లు పెడితే సరిపోతాయా? అంటూ ఆమె ప్రశ్నించారు. తనను రేవంత్ రెడ్డి కోవర్ట్ అనటం కరెక్టేనా అని నిలదీశారు. పెయిడ్ ఆర్టిస్ట్‌లతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నా రంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదన్నారు. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. పార్టీని బీజేపీలో కలపాలని చూస్తున్నారు. బీజేపీలో విలీనం చేయొద్దని చెప్పాను. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై.. నేను జైల్లో ఉన్నప్పుడే అడిగితే చెప్పాను. 101 శాతం బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఉంటే బీజేపీలో కలపడం కుదరదని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపై, తన రాజకీయ భవిష్యత్తుపై జరుగుతున్న కుట్రలపై స్పష్టంగా మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే ఉన్న కొందరు కోవర్టులు నన్ను ఓడించేందుకు ప్రయత్నించారని, పేయిడ్ న్యూస్‌లు వేసి, లేఖల్ని లీక్ చేసి, బీజేపీలోకి బీఆర్ఎస్‌ను కలిపే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను లక్ష్యంగా చేసు కుని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉండాలంటే ట్వీట్లు- చేయడం మాత్రమే కాదు, కార్యాచరణ చూపిం చాలి. పార్టీ నడిపించే సత్తా మీకు లేదని నన్ను తప్పుబడుతున్నవారు ముందుగా వాళ్లు ఏం చేశారో చెప్పాలని అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. తమపై కుట్రలు జరుగుతున్నాయని, తనను బీఆర్ఎస్ నుంచి బయటకు నెట్టాలని ప్రయత్నాలు జరుగు తున్నాయని కవిత ఆరోపించారు. నాకు ఒక్క నాయకుడు మాత్రమే ఉన్నాడు..ఆయన కేసీఆర్. కొత్త పార్టీలు ఎందుకు..ఉన్న బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను కాపాడితే చాలు. తెలంగాణ జాగృతి ద్వారా నేను పార్టీకి, రాష్ట్రానికి సేవ చేస్తున్నా,అని స్పష్టం చేశారు. నేను పదవులు అడిగినవాళ్లలోని కాదు. కేసీఆర్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవిలో పని చేస్తున్నా. నా కడుపులో బిడ్డ ఉన్నప్పుడు కూడా తెలంగాణ కోసం పోరాడిన నేను. మామూలు నాయకురాలు కాదు. నాతో పెట్టుకుంటే తీపిగా ఉండదని ఇప్పటికైనా గ్రహించాలి,అంటూ కవిత మరోసారి వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ నేతలకు చెందిన హాస్పిటల్స్ ప్రారంభోత్సవాలకు వెళ్ళింది ఎవరో అందరకీ తెలుసునంటూ పార్టీలోని అగ్రనేతలను ఆమె పరోక్షంగా విమర్శించారు. తన లేఖ లీక్ చేసిందెవరు తేల్చమంటే.. తనపై పడి ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. పదవులు కోరినట్లు తనపై పత్రికల్లో తప్పుడు వార్తలు రాయించారన్నారు. కేసీఆర్ లెక్క.. తాను చాలా తిక్కదానినని ఆమె పునరుద్ఘాటించారు. వెన్నుపోటు రాజకీయాలు తనకు రావని.. సూటిగా మాట్లాడుతానని కుండ బద్దలు కొట్టారు. సామాజిక తెలంగాణసాధన కోసంతాను పోరాడుతానన్నారు. మావా ళ్ళు కొందరు..సోషల్ మీడియాలో మహాభారతం క్యారెక్టర్లు వేస్తు న్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. వారు స్థాయికి మించి ఊహిం చుకుంటు న్నారంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ సభ తమ వలనే సక్సెస్ అయిందని కొందరు ఊహించు కుంటున్నారన్నారు. కేసీఆర్‌ను మోసేంత పెద్ద వాళ్ళు అయిపోయామని వారంతా భావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిజామాబాద్ ఎంపీగా తనను ఓడించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎంగా ఉండగా చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఏమి చేసినా.. కేంద్రం అడ్డుకోవటం లేదని ఒకింత అసహనాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇప్పటికీ గోదావరి నదీ జలాలు పంపకం సరిగా జరగలేదన్నారు. ఏపీ చేపట్టనున్న బనకచర్ల ప్రాజక్టుతో తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ మాత్రమే తన నాయకుడని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తప్ప.. ఇతర నేతల నాయకత్వంలో తాను పనిచేయనని కుండ బద్దలు కొట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న వారిని గౌరవిస్తానని కవిత పేర్కొన్నారు.

# ఒకరికి కనెక్షన్.. మరొకరికి సిలిండర్..!

**జననినాదం,తిర్యాణి 29:** ఆసిఫాబాద్ జిల్లాలో ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ల గోల్ మాల్ ఇది. ఒకరి పేరిట కనెక్షన్ ఉండగా మరొకరికి సిలిండర్ల పంపిణీ చేపడుతున్న నిర్వాకం కూడా. 'కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకం కదా..!' అని తీసుకుందామని వెళుతున్న వారికి మైండ్ దిమ్మ దిరిగి పోతున్న వైపమిది. 'ఆల్రెడీ మీకు ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ ఉందంటూ' కంప్యూటర్ రికార్డులు వెల్లడించేసరికి వాస్తవ లబ్ధిదారులు బిత్తర పోతున్నారు. ఒక గ్యాస్ కంపెనీ ఏజెన్సీలో బినామీ వ్యక్తులకు ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన వ్యవహారం పై బాధితులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒకవిధంగా సదరు గ్యాస్ కంపెనీ నిర్వాహకుల చేతివాటమే కాదు చిన్నపాటి కుంభకోణం లాంటిదని కూడా చర్చించుకుంటున్నారు. కొన్ని నెలలుగా సాగుతున్న ఈ దందా పై వివరాలు అడిగేందుకు యత్నిస్తే స్థానిక ఏజెన్సీ నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. లోపాయికారీగా లోలోపల జరుగుతోన్న ఈ గ్యాస్ కనెక్షన్ల మాయాజాలం **పై 'జననినాదం' ప్రత్యేక కథనం...**




- ఆసిఫాబాద్ 'భారత్' గ్యాస్ లో ఉచిత ఉజ్జ్వల సిలిండర్ల గోల్ మాల్..?
- ఈ ఒక్క ఏజెన్సీ పరిధిలోనే దాదాపు 2 వందల బినామీ కనెక్షన్లు
- ఉజ్జ్వల సిలిండర్ తీసుకుందామని వెళ్లి నిరాశకు గురవుతున్న లబ్ధిదారులు
- 'ఆల్రెడీ మీకు కనెక్షన్ ఉందంటూ..' వెల్లడిస్తున్న కంప్యూటర్ రికార్డులు
- ఇది మరో తరహా కుంభకోణమని వినిపిస్తున్న ఆరోపణలు
- అబ్బే అలాంటిదేమీ లేదంటున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు


దారిద్ర్య రేఖకు దిగువన ఉండే నిరుపేదలకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం బఅహత్తర గ్యాస్ కనెక్షన్ పథకం ప్రవేశ పెట్టింది. వంట చెరకు పొయ్యిలతో మహిళలు పడుతున్న ఇబ్బందులు తీర్చాలనేది ఈ పథకం లక్ష్యం. ఈ నేపథ్యంలోనే ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఎనిమిదేళ్ళ క్రితం అమల్లోకి వచ్చిన ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్లు ఆసిఫాబాద్ జిల్లాలో పక్కదోవ పడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు లబ్ధిదారుల పేరిట కనెక్షన్ ఉంటే మరొకరికి సిలిండర్ ఇస్తూ చేతివాటం ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ తీసుకుందామని వెళితే.. 'ఆల్రెడీ మీకు ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్' ఉందంటూ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చెబుతుండడంతో ఎటూ పాలుపోని పరిస్థితి నెలకొంది. తమకు ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ కావాలని నెలలు, సంవత్సరాల తరబడి తిరుగుతున్న సిలిండర్ దరి చేరని దుస్థితి ఏర్పడిందని బాధితులు లబోదిబోమంటున్నారు. ఇలాంటి గ్యాస్ కనెక్షన్లు దాదాపు రెండు వందల వరకు ఉన్నాయనే అభిప్రాయాలు సైతం ఈ సందర్భంగా వ్యక్తం అవుతున్నాయి.

### ఉజ్జ్వల గ్యాస్ పథకం అమలు ఎలా..?

వాస్తవానికి ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ పథకం గూర్చి ప్రజలకు ప్రచారం చేయాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించాలి. ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు బ్యాంకు ఖాతా జీరాక్స్ తీసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న రెండు మూడు నెలల తర్వాత సదరు కనెక్షన్ మంజూరు అవుతుంది. మంజూరు అనంతరం లబ్ధిదారుల ఇంటికి నేరుగా వెళ్లి గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలి. సిలిండర్ కనెక్షన్ ఇచ్చినట్లు ఫొటో కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఇన్ని ప్రక్రియలకు పాతరేసి ఇష్టారాజ్యంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం గమనార్హం. ఆ గ్యాస్ ఏజెన్సీ సబ్ బ్రాంచ్ లోనో.. జిల్లా కేంద్రంలోని బ్రాంచ్ లో జరిగిందో గానీ బినామీ పేర్లతో సిలిండర్లు రావడం విశేషం. ఇంత పకడ్బందీగా ఇవ్వాల్సిన గ్యాస్ కనెక్షన్లలో ఎలా అవకతవకలు జరిగాయనేది అంతు పట్టడం లేదు. దీనిపై సరైన పర్యవేక్షణ అధికారి జిల్లా కేంద్రంలో లేకపోవడమే దీనికంతటికి కారణమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ల యవ్వారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకరి పేరిట మరొకరికి ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ ఎలా మంజూరు అయ్యింది..? ఇది ఎలా సాధ్యమైంది..? అన్నదే ఇప్పుడు చిక్కు ప్రశ్న. సబ్ బ్రాంచ్ పరిధిలో జరిగిందా..? ఏదైనా సాంకేతిక సమస్యా..? అనేది నిర్ధారణ కావాల్సి ఉంది. సాధారణ గ్యాస్ కనెక్షన్లు మినహా... మిగిలిన ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ల పర్యవేక్షణ బాధ్యతలను చూసేందుకు ప్రత్యేకమైన శాఖ అనేది లేకపోవడం ఈ అవకతవకలకు దారి తీసి ఉండొచ్చనే అనుమానాలను రేకెత్తిస్తోంది. దాదాపు 2 వందల వరకు ఇలాంటి బినామీ పేర్లతో ఉజ్జ్వల కనెక్షన్లు ఉన్న దరిమిలా ఇదో రకం కుంభకోణమని చెప్పుకోవచ్చని బాధిత లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ సహా పౌర సరఫరాల శాఖ శాఖ అధికారులు పటిష్ట విచారణ చేపడితేనే ఈ ఉజ్జ్వల గ్యాస్ కనెక్షన్ల యవ్వారం డొంకంతా కదిలే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారు..? ఏం జరుగుతుందో చూడాలి మరి..!

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఆగిపోయిన రోడ్డు పనులు

జననినాదం,సిరికొండ 29: సిరికొండ మండల జాకిర్ గూడ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కోసు పటేల్ గూడ వరకు వేయాల్సిన బీటీ రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయి. అలాగే కోసు పటేల్ గూడ నుండి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు సైడ్ నాల మట్టి సేకరణ చేశారు. దీంతో రోడ్డు మొత్తం బురదగా మారింది వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణంలో కంకర, డాంబర్ వేయకుండా వదిలేయడంతో వర్షాకాలంలో రోడ్డంతా బురదమంగా మారి ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారు. పనులు మొదలు పెట్టి నాలుగు నెలలు గడుస్తున్నా ఇంకా పనులు మాత్రం పూర్తి చేయడం లేదు. అధికారుల పర్యవేక్షణ కొరవరడడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా



అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు టాయిలెట్లు కడుగుతే తప్పేంటి..?

**గురుకులం సొసైటీ సెక్రటరీ వర్షిణి తీరుపై..**
**మాదిగ హక్కుల దండోరా ఆందోళన..**
**వెంటనే విధుల నుంచి తప్పించాలని డిమాండ్**



జననినాదం, బెల్లంపల్లి 29: విద్యార్థులు టాయిలెట్ కడుగుతే తప్పేంటి అన్న సాంఘిక సంక్షేమ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి వ్యాఖ్యానాలపై దళిత సంఘాలు భగ్గుమన్నాయి. విద్యార్థుల పట్ల అనుచితంగా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంహెచ్డీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో ఆందోళనకు దిగారు. టాయిలెట్లు కడుగుతే తప్పేంటి అన్న ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిని విధుల నుండి తొలగించి ఆమె అహంకారానికి తగిన బుద్ధి చెప్పాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు డిమాండ్ చేశారు.తెలంగాణ గురుకుల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి ఒక వీడియోలో మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలో విద్యార్థులు టాయిలెట్లు కడుగుతే తప్పేంటి, వారి రూమ్ లు వారే క్లిన్ చేసుకోవాలి,వారి బట్టలు వారే ఉత్కోవాలి ఎవరచ్చి చేస్తారనీ మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఏమైనా పై కులం నుండి వచ్చారా ? అని విద్యార్థుల పట్ల అవమాన కరంగా మాట్లాడిన ఆమెకు కార్యదర్శిగా కొనసాగే అర్హత లేదన్నారు. గురుకులాల సొసైటి సెక్రటరీ అలుగు వర్షిణి పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ గురుకుల పాఠశాలలు ఉన్నాయి కాబట్టే ఆమె గురుకుల పాఠశాలలకు సెక్రటరీ గా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్ టి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో గౌరవ ప్రదంగా ఉండలని చదువు ద్వారానే ఒక సామాన్యుడు అసామాన్యుడుగా మారి సమాజంలో గౌరవం పొందుతాడని డా బి ఆర్ అంబేద్కర్ ఆలోచనల నేపథ్యంలో లక్షలాది రూపాయలు వెచ్చించి గురుకులను కట్టించారని తెలిపారు. ప్రభుత్వం వేలాది రూపాయల జీతాలు ఇస్తూ వారిని నియమిస్తే ఇలా మా గురుకుల విద్యార్థుల పట్ల అత్యంత హేయంగా అవమానకరంగా మాట్లాడడం బాధాకరమని వాపోయారు. ఇలాంటి సంఘటనలు వఅతం కాకుండా ఎస్సీ గురుకులాకీ ఎస్సీ అధికారులనే సెక్రటరీగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగారపు రమేష్, సీనియర్ నాయకుడు కుషణపల్లి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అకునూరి రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఇడిగిరాల ప్రసాద్, నాయకులు గొగర్ల శేఖర్, నియోజక వర్గ ఇంచార్జి ఎనగందుల శివాజీ పట్టణ అధ్యక్షుడు బెజ్జలా సంపత్ పట్టణ కార్యదర్శివేముల మల్లేష్, కోశాధికారి తుంగపల్లి వెంకటేశ్, పట్టణ సీనియర్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 29:** ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో నిర్మిస్తున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి సందర్శించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం, అమృత్ 2.0 పథకాల ద్వారా ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో పట్టణంలో చేపట్టిన అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని ఆస్నాద్, గంగారం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశిల్దార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న రకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల అదనపు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# లే-అవుట్లను నిబంధనలకు లోబడి అనుమతించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 29:** జిల్లాలో భూముల లే -అవుట్ల కొరకు అందిన దరఖాస్తుల సంబంధిత భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తు సంబంధిత భూమి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం, వెంచర్ల ఏర్పాటులో భాగంగా లే-అవుట్ కొరకు అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నియమ, నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. లే-అవుట్ దరఖాస్తు సంబంధిత భూమి నిషేధిత జాబితా, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉన్నది. లేనిది.. నిర్ధారించుకోవాలని, లే-అవుట్ సమీపంలో చెరువులు, వాగులు ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ భూములు రక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను చట్టం ప్రకారం చర్యలు తీసుకొని స్వాధీనపర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ వ్యవసాయ ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**సీఐ దేవేందర్‌రావు**

**జననినాదం,చెన్నూరు 29:** వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, మందులు, నకిలీవి అమ్మితే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ దేవేందర్‌రావు హెచ్చరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని పలు ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలో గోదాములలో నిలువ ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి రసీదులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు అమ్మితే చర్యలు తీసుకుంటామని నకిలీ ఎరువులు, విత్తనాలు, మందులు, అమ్మితే షాపులు సీజ్ చేసి షాపు యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని. అత్యధిక లాభాలు గడించాలని ఆశతో పట్టణంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల యజమానులు నాసిరకం ఉత్పత్తులను రైతులకు అంటగడుతూ ఎటువంటి



రసీదులు లేకుండా అమ్ముతున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషికి దక్కిన పరిపూర్ణ ఫలితమిది..!

**పది, ఇంటర్ లో వంద శాతం ఫలితాలకు 5 లక్షల ప్రభుత్వ నజరానా**
**కాసీపేట సాంఘిక సంక్షేమ గురుకులానికి చెక్కు అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**హైదరాబాద్ లో చెక్కు అందుకున్న ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్**



**జననినాదం,బెల్లంపల్లి 29:** తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి సంతోష్ కుమార్ బుధవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఐదు లక్షల చెక్కును, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల వెలువడిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కు రూ.5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లో గల బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 239 సాంఘిక సంక్షేమ గురుకులాలలో వంద శాతం సాధించిన 14 గురుకులాల్లో కాసిపేట గురుకులం ఉండడం హర్షనీయమన్నారు. పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్ గా సిహెచ్ చైతన్య 549, అలాగే 500 పైగా మార్కులు 22 మంది విద్యార్థులు సాధించారన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం, కామన్ డైట్ మెనూ అమలు చేయడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండి చదువు పట్ల దృష్టి సారించడం జరుగుతుందన్నారు. మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషిచేసిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ స్పూర్తితో భవిష్యత్తులో ఇంతకన్నా మంచి ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నూరు శాతం ఫలితాలను సాధించిన ప్రిన్సిపాల్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ , సాంఘిక సంక్షేమ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని, కాళేశ్వరం జోన్ -1అధికారిని అరుణ కుమారి ప్రత్యేకంగా అభినందించారు.

# మరో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**జననినాదం, జైనూర్, మే 29:** రైతులు పండించిన జన్న ధాన్యం కొనుగోలు చేయుట లో మొదటి కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు అధిక మంది ధాన్యం తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడుతుండగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రెండో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు డిసిఒ రాథోడ్ బిక్కుమార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథరావు సహకార చైర్మన్ కొడప హన్ను పటేల్ తెలిపారు. జన్న కొనుగోలు ఈనెల 31కి ఆన్లైన్ ముగిస్తుండడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం మార్కెట్ కమిటీ యార్డులో మరో కాంట ద్వారా కొనుగోలు ప్రారంభించి న్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం అని రెండు రోజుల కింద మార్కెట్ యార్డ్ దాన్యంతో నిండిపోయిందని రైతులకు ఇబ్బంది కాకుండా ప్రతి గింజ కొంటాం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా సమస్యలు రాకుండా చొరవ తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరో కంట ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారిచేయడం జరిగిందని వారు విలేకరులతో తెలిపారు. రైతులు ఈ రెండు కొనుగోలు కేంద్రాల్లో జన్న ధాన్యాన్ని విక్రయించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెస్రం అంబాజిరావు,కుంరశంకర్, చిర్లే లక్ష్మన్, సహకార సీఈఓ జనార్దన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి మండలంలో రెవెన్యూ సదస్సులు



**జననినాదం,జైనూర్, మే 29:** మండలంలో జూన్ 3 నుంచి 13 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జైనూర్ తాసిల్దార్ ఆడ బిర్షావ్ తెలిపారు. 3న శివునూర్ దుబ్బగూడ గ్రామపంచాయతీలో,4న మార్ల వాయి,పవర్ గూడ గ్రామపంచాయతీలో, 5న పొలాస, జామిని, గ్రామపంచాయతీలో 6న రాసిమెట్ట, బూసిమెట్ట గ్రామపంచాయతీలో,9న డబోలి,లెండిగూడ గ్రామాల్లో, 10న జంగాం,ఉషగాం, పంచాయతీలో, 11న ఆశపెల్లి, జెండగూడ పంచాయతీల్లో,12న పట్నాపూర్,గూడ మామడ, పంచాయతీల్లో 13న జైనూర్, అడ్డా సారా పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఆడబీర్షావ్ తెలిపారు. రైతులు 28 సదస్సులో పాల్గొని తమ భూ సమస్యలు ఏమైనా ఉంటే విన్నపించాలని ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కోరారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని

## స్వయంగా కూరగాయల విత్తనాలు కొనుగోలు చేసుకున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి



**జననినాదం,జైనూర్,మే 29:** రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు .గురువారం జైనూర్ మండల కేంద్రంలోని వారపు సంతలో సాదాసీదాగా సందర్శించి, ప్రధాన రోడ్డుపై విక్రయిస్తున్న దుకాణంలో అవసరమైన వస్తువు కొనుగోలు చేశారు,అనంతరం వ్యవసాయ శాఖ ఏడిఏ వెంకటే తో కలిసి మండల కేంద్రంలోని కిషాన్ ఆగ్రో టెక్ విత్తన విక్రయ దుకాణాన్ని సందర్శించింది. విత్తన విక్రయ దుకాణంలో ఏఏ విత్తనాలు ఏ క్వాలిటీ విత్తనాలు ఉన్నాయని ఏడీఏతో అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే కోవలక్ష్మికి కావలసిన కూరగాయల విత్తన ప్యాకెట్లను స్వయంగా కొనుగోలు చేశారు. కొనుగోలుతో పాటు ఇద్దరు ముగ్గురు రైతులకు కూరగాయల విత్తన ప్యాకెట్లను కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం అంటే తన కూడా చాలా ఇష్టమని తన వంట భూమిలో వ్యవసాయం తో పాటు కూరగాయలు పండించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మర్స్ కోలా సరస్వతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంతియాజ్ లాల, మండల ఉపాధ్యక్షులు అత్రం శంకర్, జైనూర్ మాజీ ఎంపీపీ కొడప విమల ప్రకాష్, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు భీంరావు, కిషన్ ఆగ్రో టెక్ దుకాణం యజమాని అబ్దుల్ ఖదీర్, రావుజీ గూడా మాజీ ఉపసర్పంచ్ ఖలీల్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో 24 వేల 705 మంది

# రైతుల ఖాతాలలో 262 కోట్ల రూపాయల జమ



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 29:** జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 24 వేల 705 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 73 వేల 814 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 262 కోట్ల 10 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 205 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 2 వేల 500 నుండి 5 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఈ నెల 30న ఇంటర్వ్యూ

## జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్

జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి 29: జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఎన్.హెచ్.ఎం. విభాగంలో ఖాళీగా ఉన్న 2 నర్సింగ్ ఆఫీసర్, 1 డి.డి.ఎం. పోస్టులను భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు (1:3) ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంవ లకం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో సకాలంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు జిల్లా అధికారిక వెబ్సైట్ %https://mancherial.telangana.gov.i సంప్రదించాలని తెలిపారు.

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు



**ఖమ్మం,మే29:** అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.

కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు..



కమాన్ పూర్ మే 29. కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి కొలుపు ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ముంచాయి. మొదటిరోజు అమ్మవారికి పాలకొరక వేయడం జరిగింది. రెండవ రోజు పెద్దమ్మ తల్లికి పంచామృతాలచే అభిషేకం నిర్వహించారు. అలాగే డప్పు చప్పుల మధ్య పెద్దమ్మ తల్లి జోగును గ్రామంలో ఊరేగించారు. పెద్దమ్మ తల్లి కథను కళాకారులు వివరించారు. బుధవారం సాయంత్రం అమ్మవారి బోనాలను పెద్ద ఎత్తున సుమారు 400 మంది మహిళలు ఊరేగింపుగా తీసుకువచ్చి పెద్దమ్మ ఆలయంలో పెద్దమ్మతల్లికి సమర్పించారు. గురువారం నాడు బలి కార్యక్రమం అనంతరం తమ తమ ఇండ్లలో వంటకాలు చేసుకొని తమ బంధువులతో విందును ఆరగించారు. కొలుపు ఉత్సవాలు గుండారంలో జరగడంతో గ్రామంలో రెండు రోజులపాటు పండగ వాతావరణం నెలకొంది. ఆనందాల మధ్య అమ్మ వారి కొలుపు ఉత్సవాలు ముగిసిపోయాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు గ్రామస్తులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

**ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత**
**భూసమస్యలను క్షేత్రస్థాయిలో**
**పరిష్కరించాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



జననినాదం,ఖమ్మం,మే29 : జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేది... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

# డాక్టర్ గంగాసాగర్ ను సన్మానించిన మెట్ పల్లి గంగపుత్ర సంఘం

మెట్ పల్లి మే 29: మెట్ పల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్ గా నియమితులైన ఐఎంఏ మెట్ పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ని మత్స్య పారిశ్రామిక పట్టణ చైర్మన్ పర్రె శంకర్, పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆయన చేసిన వైద్య మరియు సామాజిక సేవలను జాతీయ ఐ ఎం ఏ గుర్తించి ఉన్నత పదవిని అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక పట్టణ చైర్మన్ పర్రె శంకర్, గంగపుత్ర సంఘ అధ్యక్షులు మాన్కాల చిన్నయ్య, ఆర్మూర్ నరేందర్, ఆర్మూర్ రాజేష్, కుడుముల సాయన్న, సెక్రెటరీ ఆర్మూర్ గంగన్న, క్యాషియర్ మగ్గిడి సురేష్, పర్మి నరసయ్య, పారి పెల్లి రమేష్, ఆర్మూర్ రంజిత్, పారీపల్లి కిషన్, మాన్కాల పోచయ్య, పారిపెల్లి గంగాధర్ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు




**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు**
**యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు**
**గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్నిగెలిపిస్తారు**
**ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు**
**జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

మేడ్చల్,మే29: పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత


## కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే

హైదరాబాద్,మే29: నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నానష్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్‌తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు- పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే,




మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక పక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# భూ మాఫియా..ఆరాచకం



అదిలాబాద్, మే 29,: తెలంగాణ రాష్ట్రంలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఇప్పల్ నవేగామ్ గ్రామంలో భూ మాఫియా రెచ్చిపోతోంది. గ్రామానికి చెందిన వందకు పైగా కుటుంబాలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నాయి. తమ భూమి, ఇళ్లను ఖాళీ చేయాలంటూ ముగ్గురు వ్యక్తులు రెండు సంవత్సరాలుగా నిరంతరం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామీణులు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ)ని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.ఆసిఫాబాద్ మండలానికి చెందిన శ్రీనివాస్, చరణ్ దాస్, మనోజ్ అనే ముగ్గురు వ్యక్తులు ఇప్పల్ నవేగామ్ గ్రామానికి చెందిన భూమి తమదేనని, తమ పేరున పట్టా ఉందని గ్రామస్తులతో ఇళ్లను ఖాళీ చేయాలంటూ బెదిరిస్తున్నారు. గ్రామంలో సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నారు. ఇలా వారు గత రెండు సంవత్సరాలుగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు బాధితులు ఆర్‌డీఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ముగ్గురు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించి.. గ్రామస్తులను మానసికంగా వేధిస్తున్నారని, కొన్నిసార్లు భౌతిక దాడులకు కూడా ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీని వల్ల గ్రామస్థులు నిరంతరం భయంతో బతుకుతున్నారని.. తమ ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.బాధితుల వాదన ప్రకారం.. వారు నివసిస్తున్న ఈ స్థలంలో గత 200 సంవత్సరాలుగా వారి పూర్వీకులు నివసిస్తున్నారు. తరతరాలుగా ఇదే గ్రామంలో నివాసముంటూ.. ఇంటి పన్నులు, కరెంట్ బిల్లులు వంటి అన్ని రకాల ప్రభుత్వ పన్నులను సక్రమంగా చెల్లిస్తున్నట్లు గ్రామస్తులు రుజువులు చూపిస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల్లో కూడా తమ పేర్లు ఉన్నాయని, అన్ని రకాల హక్కులు తమకే ఉన్నాయని వారు బలంగా చెబుతున్నారు. తాము నివసిస్తున్న భూమిపై అసలు ఎలాంటి వివాదం లేదని.. అక్రమంగా ఆ ముగ్గురు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.భూ మాఫియా బెదిరింపుల వల్ల గ్రామంలో శాంతి భద్రతలసమస్యలుతలెత్తుతున్నాయని, తమకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరుతూ గ్రామస్తులు ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ధర్నా కూడా నిర్వహించారు. అధికారులు తక్షణమే స్పందించి, బెదిరింపు లకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. తమ భూములకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఋతు పరిశుభ్రతపై మహిళలకు డాక్టర్ సంధ్యారాణి,అవగాహన..



జమ్మికుంట మే 29: గురువారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెం, లో అంతర్జాతీయ ఋతు శ్రావ పరిశుభ్రత దినోత్సవం మరియు యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగ పై మరియు ఋతుపరిశుభ్రతపై కిషోర బాలికలకు మరియు మహిళలకు డాక్టర్ సంధ్యారాణి, అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు రుతు శ్రావ సమయంలో సరైన పౌష్టికాహారం తీసుకోవాలని కిషోర బాలికలకు మరియు మహిళలకు సూచించారు. రుతు శ్రావ సమయంలో మహిళలు కనీసం రోజుకు నాలుగైదు గంటలకొకసారి సానిటరీ ప్యాడ్స్ మార్చుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బెల్లం, ఆకుకూరలు, ఖార్జుర, పాలు, పండ్లు, పెరుగు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ రుతు శ్రావ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో 5 రోజుల పాటు కిషోర బాలికలకు, మహిళలకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో మరియు అన్ని గ్రామాలలో అవగహన కల్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, ఆరోగ్య విద్యాభోధకుడు , హెల్త్ సూపర్వైజర్ ఏ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం లు అరుణ, సరళ , టి బి కోఆర్డినేటర్ తిరుపతి, సరిత, శైలజ ఆశా కార్యకర్తలు మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు...

# వర్షాలతో రైతులు ఆగమాగం...

నిజామాబాద్, మే 29, : వారం రోజులు గా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రైతన్నలు తీవ్ర నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి మొక్కజొన్న పంటలు చేతికొచ్చిన తర్వాత రోడ్ సైడ్ కు ఆరబోసేందుకు వంచదా వారం రోజుల నుంచి వర్షం వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని వరి సంచులు నింపి ఉంచిన తర్వాత కాంటాక్ట్ చేయకపోవడం వల్ల కూడా కుప్పలుగా రోడ్‌సైడ్‌కే ఉన్నాయని వాపోతు న్నారు. మరికొన్ని వరి గొప్పలు తడిసిపోయి ముద్దాయ్యయని చెబుతున్నారు. ఒక రోజు కూడా గ్యాప్ లేకుండా కురుస్తున్న వర్షంతో రైతులు తీవ్ర నష్టపోతున్నామని పేర్కొంటున్నారు.తడిసిపోయిన వారి మొక్కజొన్న పంటలు కొనుగోలు కేంద్రాల్లో కొంటారా లేదా అని సమస్య కూడా వెంటాడుతుందని చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. కొన్నిసార్లు మైయ్చర్ లేదని మరి కొన్నిసార్లు సంచులు దొరకడం లేదంటూ సాకులు చెబుతున్నారని అంటున్నారు.వారం రోజులు కురిసిన వర్షంతో పంటలు మొత్తం పరిస్థితులు ఘోరంగా తయారయ్యాయని వాపోతున్నారు. దీంతో రైతులు ఏమి చేయని దిక్కుతోచని పరిస్థితిలో లబోదిబో అంటూ వరుణుడు కరుణించాలని వారు ఆకాశం వైపు చూస్తున్నారు. తమ కష్టం ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడంలేదని ఆవేదన చెందుతున్నా రు. సంబంధిత అగ్రికల్చర్ అధికారులు పంట నష్టం జరిగిన రైతులకు సర్వే చేసి పంట నష్టపరిహారం అందే విధం గా చూడాలని రైతులకు కోరుతున్నారు. ఈ విషయంపై జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు గాని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గాని స్పందించాలని వేడుకుంటున్నారు.తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనడం లేదు. దీంతోతీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ధాన్యానికి డబ్బులు చెల్లించాలి.

## రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడాలి శాస్త్రవేత్త డాక్టర్ కే రాజశేఖర్



బజార్ హత్నూర్: రైతులు పంటలకు రసాయన ఎరువులను తక్కువ మోతాదులో వాడి ఖర్చులను తగ్గించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ కే రాజశేఖర్ తెలిపారు. గురువారం మండలంలోని ధర్మపురి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులతో కలిసి నిర్వహించారు. శాస్త్రవేత్తలు రాజశేఖర్, శివ చరణ్ రైతులతో మాట్లాడుతూ విత్తనాలను 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిన తరువాతనే విత్తుకోవాలని సూచించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు, కాయకుళ్లు, సోయాబీన్ ,పంటలో కాండపు ఈగ, పెంకు పురుగు, మొక్కజొన్న పంటలు కత్తెర పురుగు, శనగ లో ఎండు తెగులు, కందిలో మారుకా మచ్చల పురుగు నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ సౌదీ, వ్యవసాయం విస్తరణాధికారి, వెటర్నరీ అసిస్టెంట్, రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

విజయవాడ: యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా విజయవాడ, బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో గురువారం జరిగిన పోలీస్ యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కలిసి పాల్గొని, యోగాసనాలు అభ్యసించారు విజయానంద్ మాట్లాడుతూ తనువు, మనసును ఏకం చేసి.. శరీరం మొత్తాన్ని స్వచ్ఛతతో నింపే దివ్య ఔషధం యోగా. ప్రతిఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్ష. 26 జిల్లాల్లోనూ ప్రతిరోజూ ఒక ఇతివృత్తంతో ఉత్సాహంగా పండగ వాతావరణంలో యోగా కార్యక్రమాలు సాగుతున్నాయి. రైతులు, విద్యార్థులు, కార్మికులు.. ఇలా ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగం చేసే లక్ష్యంతోనే థీమ్ యోగా నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు వుంటాయి. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల సరళమైన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాలు వుంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో ప్రతిగ్రామంలోనూ ప్రతి పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. జిల్లాకు నాలుగు చొప్పున పర్యాటక ప్రాంతాల్లో యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. జూన్ 21న విశాఖలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో విజయవంతంగా ముగిసిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు అయిదువేల మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్; సీసీఎల్ఏ, ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, బ్రహ్మకుమారీలు, అమరావతి యోగా కేంద్ర యోగా ఔత్సాహికులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హజరయ్యారు.

# యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి...

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం...**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**
**యోగాంధ్ర లో అందరూ భాగస్వాములు కావాలి**
**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

తిరుపతి, మే29: యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి... యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరని శ్రీనివాసులు సంయుక్తంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్కు నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన యోగాంధ్ర- 2025 శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జూ క్యూరేటర్ సెల్వం, డి ఎఫ్ ఓ వివేక్, యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం లో నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని అన్నారు. నెలరోజులు పాటు యోగాపై ప్రజలకు అవగాహన, ప్రయోజనాలు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొంచామని అన్నారు. ఈ నెల 21 న మహిళా వర్సిటీలో యోగా దినోత్సవాన్ని ప్రారంభించామని, అప్పటి నుండి ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగా పై అవగాహన వచ్చేలా రానున్న రోజుల్లో మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత, విశిష్టత కలిగిన 5 ప్రదేశాల్లో భాగంగా నేడు ఎస్.వి జూ పార్క్ నందు యోగ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. తిరుమల, శ్రీహరి కోట, చంద్రగిరి కోట, శ్రీకాళహస్తి, యోగా పై పలు అవగాన కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని అన్నారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని తెలిపారు అలాగే ప్రతి ఒక్కరు ఇంకో నలుగురికి యోగ చేయడం వల్ల ప్రయోజనాలను వివరించి వారి చేత కూడా యోగాను చేయించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి నలుగురు మాస్టర్ ట్రైనర్ లను ఏర్పాటు చేశామని వారు ఒక్కొక్కరు 200 మందికి ట్రైనింగ్ ఇచ్చి ప్రతి మండలంలో, గ్రామంలోని ప్రతి పౌరుడికి యోగా పై అవగాహన కలిగేలా చూస్తున్నామని. సుమారు జిల్లాలో 10 లక్షల మంది యోగా లో ప్రావీణ్యం పొందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విశాఖ పట్టణంలో గౌ.ప్రధానమంత్రి హాజరు కానున్న కార్యక్రమానికి కూడా జిల్లా నుండి యోగా లో శిక్షణ తీసుకున్న వారిని పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి యోగ పై అవగాహన కలిగేలా అవగాహన కార్యక్రమాలు జిల్లా అంతట చేపడుతామని తెలిపారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్రను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని



పురస్కరించుకుని నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జూన్ 21న విశాఖపట్నం లో సుమారు ఐదు లక్షల మంది తో యోగా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని అన్నారు. యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. మునిసిపల్, మండల, గ్రామ స్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహన్, సాంఘిక సంక్షేమ సాధికారతాధికారి మరియు నోడల్ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, టూరిజం శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, అటవీశాఖ అధికారులు మరియు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆయుష్ సిబ్బంది, స్థానిక ప్రజలు,యువత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి పుష్కర ఆదాయం రెండు కోట్ల 83 లక్షలు



జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 29: సరస్వతి నది పుష్కరాల సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి పుష్కరాలు 12 రోజులలో హుండీ ద్వారా రు.1,36,28,099 ఆదాయం వచ్చినట్లు హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, సహాయ కమీషనర్ ఆర్ సునిత పాల్గొన్నారు. గదుల అద్దె ద్వారా రు. 1,71,000, హెూమముల ద్వారా రు.1,23,000, శీఘ్రదర్శనం ద్వారా రు. 5,60,000, ప్రసాదముల ద్వారా రు.138,36,552, హుండీల ఆదాయం రు. 1,36,28,099, మొత్తం రు. 2,83,18,651, మిశ్రమ బంగారు 15 గ్రాములు, మిశ్రమ వెండి 1-750 గ్రాములు వచ్చినట్లు పర్యవేక్షణాధికారి నందనం కవితవెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పుష్కరాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ నిధులను ఆలయాలకు కేటాయించిన ఘనత కేసీఆర్‌దే: మాజీ మంత్రి జోగురామన్న



బేల : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు నిధులు కేటాయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బేల మండలం సిర్సన్న గ్రామంలో నూతనంగా నిర్మించిన మార్కండేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు , అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయానికి రూ. 21 వేలను అందజేశారు. ఆలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ప్రభుత్వ నిధులు ఆలయాలకు కేటాయించడం కేసీఆర్‌కే మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. సనాతన హిందూ ధర్మాన్ని మరింత ప్రజలకు చేరువ చేస్తూ యాగాలతో పాటు యజ్ఞాలు చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తూ, శాంతి స్థాపనతో పాటు మానసిక ప్రశాంతతను అలవర్చు కోవచ్చన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రవుత్ మనోహర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్యాం ప్రమోద్ రెడ్డి, నాయకులు సతీష్ పవర్, విపిన్, మాస్క్ తేజీరావు, బాల్ చందర్, దేవన్న, దీపక్ గౌడ్ , సురేష్, తదితరులు పాల్గొన్నారు.


# పెద్దాపూర్‌లో చోరీ కేసుకు తెర.. నిందితుడి అరెస్ట్



హనుమకొండ : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జరిగిన గొలుసు దొంగతనానికి సంబంధించి కేసు విజయవంతంగా చేధించారని గురువారం పోలీసులు తెలిపారు. తేదీ 25.05.2025 న రాత్రి పెద్దాపూర్ గ్రామానికి చెందిన చీకటి పద్మ ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు అందిందని, ఫిర్యాదులో రెండు కేజీల వెండి, 8.5 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేయగానే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ను నేరం జరిగిన స్థలానికి పంపి ఆధారాలను సేకరించారు. అనంతరం పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను నియమించి ఆధునిక టెక్నాలజీ సహాయంతో పాటు పాత నేరస్థుల వివరాలను విశ్లేషించారు. ఈ దర్యాప్తులో భాగంగా ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతడు పెద్దాపూర్ గ్రామానికి చెందిన నాగోబోయిన శివరాజ్ అనే విషయం వెల్లడైంది. అతను ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ దొంగతనానికి పాల్పడ్డానని ఒప్పుకున్నాడు. వివరాలు ప్రకారం అతను తేదీ 25.05.2025 న రాత్రి 1 గంట ప్రాంతంలో బాధిత ఇంట్లోకి తలుపులు తీసి ప్రవేశించి బంగారు కమ్మలు %-% 5 గ్రాములు, మాటీలు 2.5 గ్రాములు, బంగారు రింగు %-% 1 గ్రాము, మొత్తం బంగారం 8.5 గ్రాముల బంగారం, వెండి కాళ్ళ కడియాలు %-% 50 తులాలు, మరొక జత కాళ్ళ కడియాలు 50 తులాలు, పోలాడుకలు 30 తులాలు, కాళ్ళ పట్టీలు %-% 20 తులాలు, కాల పట్టీలు %-% 10 తులాలు, వెండి గొలుసు %-% 10 తులాలు, ఇతర వెండి వస్తువులు %-% 30 తులాలు, మొత్తం వెండి రెండు కేజీలుగా గుర్తించారు. ఈ చోరీ చేసిన ఆభరణాలను తన ఇంటి పక్కన ఉన్న పొదల్లో ఓ సంచిలో దాచినట్టు వెల్లడించాడు. పోలీస్ అధికారులు పంచుల సమక్షంలో అక్కడికి వెళ్లి ఆ సంచిని స్వాధీనం చేసుకున్నారు. అందులో మొత్తం 8.5 గ్రాముల బంగారం, రెండు కేజీల వెండి ఆభరణాలు లభ్యమయ్యాయి. ఈ నిందితుడు 2023లో ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో రాబరి కేసులో కూడా నేరస్థుడిగా ఉన్నాడు. ఆ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్ ను కూడా సేకరించి, నేడు నిందితుడిని పరకాల కోర్టు ముందు హాజరుపరచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. ఈ కేసును వేగంగా, సమర్థంగా చేదించడంలో తమ ప్రతిభను చూపిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, కానిస్టేబుల్ కే. శ్రీనివాస్ ని పరకాల ఏసిపి అభినందించారు.

## రేషన్ కార్డులలో అక్రమాలపై

# కొరడా




నిజామాబాద్, మే 29: చాలారోజుల తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. సాధారణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో అక్రమార్కులు రెచ్చిపోయారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం అక్రమ రేషన్‌కార్డుల గుట్టు రట్టు చేస్తోంది. రేషన్ కార్డుల జారీపై అనుమానాలు వ్యక్తం చేసింది.తెలంగాణలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. లక్షలాది మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. మరికొందరు మార్పులు, చేర్పుల కోసం అప్లై చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి.. నూతన కార్డులను జారీ చేస్తున్నారు. ఈ సమయంలో.. కేంద్ర ప్రభుత్వం ట్విస్ట్ ఇచ్చింది. కొత్తగా జారీ అవుతున్న కార్డులకు సంబంధించి అక్రమాలు జరిగినట్టు గుర్తించింది.కేంద్ర ప్రభుత్వం అక్రమ రేషన్‌కార్డుల గుట్టు రట్టు చేస్తోంది. ఉదాహరణకు ఒక్క కామారెడ్డి జిల్లాలోనే దాదాపు 1700 అక్రమ కార్డులున్నట్లు అనుమానం వ్యక్తం చేసింది. ఆ కార్డుల వివరాలను జిల్లాకు పంపించడంతో.. అధికారులు క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే 83 శాతం పూర్తయింది. కేంద్రం అభ్యంతరం తెలిపిన కార్డుల్లో 1400 వరకు వివరాలపై ఆయా మండలాల్లో తహసీల్దార్లు విచారణ పూర్తిచేశారు. మరో 280 పరిశీలించాల్సి ఉంది.ఇప్పటి వరకు విచారణ చేసిన కార్డుల వివరాల నివేదికలను.. అధికారులు ఆన్‌లైన్‌లో కేంద్రానికి పంపిస్తున్నారు. ఇందులో చాలా కార్డులు అనర్హత కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. కామారెడ్డి జిల్లాలో ప్రస్తుతం 2.56 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా.. క్షేత్రస్థాయిలో మరోమారు రేషన్‌కార్డులపై విచారణ చేయిస్తే.. మరికొందరు అనర్హుల వివరాలు బయట పడే అవకాశముంది.కేంద్రం ఇచ్చిన జాబితా ప్రకారం.. రేషన్ కార్డులు విచారణ చేసి ఆన్‌లైన్‌లో నివేదిక పంపిస్తున్నామని డీఎస్‌వోలు చెబుతున్నారు. అటు క్షేత్రస్థాయిలో నిర్వహించిన విచారణలో.. విస్తుపోయే విషయాలు తెలుస్తున్నాయి. మైనర్ల పేరిట కూడా కార్డులు జారీ అవుతున్నట్టు విచారణలో తేలింది. నకిలీ ఆధార్ కార్డులు పెట్టి రేషన్ కార్డులు పొందిన వారు కూడా ఉన్నారు.ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణలోనూ రేషన్ కార్డులు ఉన్నట్లు విచారణలో తేలింది. ఇవే కాకుండా.. రేషన్‌కార్డులో పేరొకరిది.. ఆధార్‌కార్డు మరొకరిది ఉన్నవి కూడా బయటకు వస్తున్నాయి. సైలెంట్ కార్డులు భారీగా ఉన్నట్టు తెలుస్తోంది. వీరు ఆరు నెలల నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా బియ్యం తీసుకోలేదని అధికారులు చెబుతున్నారు. కొందరు మృతిచెందినా.. వారి కార్డులు రద్దు కాలేదు. మరికొందరికి బియ్యం అవసరం లేకున్నా కార్డులు తీసుకున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమైన తర్వాత.. ప్రతీ నెల 10 నుంచి 15 శాతం మంది రేషన్ సరకులు తీసుకోవడం లేదని అధికారులు గుర్తించారు.

# అధికారం కోసం రాజకీయ డ్రామాలు

**ఎందరో ఉద్యమకారులను మింగిన బిఆర్ఎస్**
**అధికారం కోసం ఏమైనా చేసే కెసిఆర్ కుటుంబం**
**ఎందరో రాజకీయ జీవితాలను నాశనం చేసిన ఘనత**
**కెసిఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం**

హైదరాబాద్,మే29 : బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందినస్తూ.. కల్వకుంట్ల ఫ్యామిలీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెరతీశారంటూ మండిపడ్డారు. ఇదంతా కేవలం స్టంట్ రాజకీయమని అన్నారు. భారత దేశం కర్మ భూమి అని.. ఇక్కడి పాపలకు ఇక్కడే శిక్ష అనుభవించాలన్నారు. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారని.. అందులో కవిత పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది అంటూ కల్వకుంట కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని అప్పుడే చెప్పానన్నారు. పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు ప్రజలకు రుద్దారని ఫైర్ అయ్యారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని అన్నారు. దీనితో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అధికారంలోకి రావడానికే కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే, మహేందర్ రెడ్డిని గెంటేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం కొత్త సినిమా చూపిస్తోందని అటూ కామెంట్స్ చేశారు. పాలనకు కేటీ-ఆర్ అనర్హుడని కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహం కోసం చూస్తున్నారన్నారు. కేసీఆర్‌ను మరోసా రి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. వీరి డ్రామాలు ఇక చాలించా లని, ప్రజలుకూడా వీరి రాజకీయాలు గమనించాలని అన్నారు.

# మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలి..

**వన మహోత్సవంపై అదనపు కలెక్టర్ రాధికాగుప్తా**




మేడ్చల్ కలెక్టరేట్, మే 29 : వన మహోత్సవాన్ని ఈ ఏడు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంపై గ్రామీణాభివృద్ధి, అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కమీషనర్లతో సమీక్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలం ముందుగానే మొదలైనందున ఈ సారి మొక్కలు నాటే కార్యక్రమం వన మహోత్సవాన్ని మొదలు పెట్టాలని సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. మొక్కలను రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ సంస్థల్లో విరివిగా నాటి లక్ష్యాన్ని సాధించాలన్నారు. పండ్లు, ఔషధ మొక్కలతోపాటు ఈత మొక్కలను తప్పనిసరిగా 10 శాతం నాటేలా చర్యలు చెప్పారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, మొక్కలు నాటిన స్థలాలను జియో ట్యాగింగ్ ద్వారా (టీజీఎఫ్ఎంఐఎస్) వెబ్‌సైట్‌లో ప్రతీరోజు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సాంబశివరావు, జిల్లా అటవీ శాఖాధికారి జానకిరాం, పర్యాటక శాఖాధికారి శ్రీధర్, ఆర్ అండ్ బీ ఈఈ శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్ కుమార్, హౌజింగ్ పిడి రమణ మూర్తి, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, అటవీ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల మే 29: తహసీల్దార్లు ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరిస్తూ ప్రజల అభిమానం పొందాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్ పూర్ తహశీల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ జి.సుజాత ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సమస్యలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలన్నారు.తహశీల్దార్ వెంట మాజీ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.

# పట్టుచీర పరీక్షకు పంచ సూత్రాలు!



వేల రూపాయల ఖరీదు పెట్టి పట్టు చీరలు కొనుక్కుంటాం. షాపు వాళ్లు చెప్పిన దాన్ని బట్టి ఓహో ఆహా అని మనమూ అనుకుంటాం. కానీ అది అసలైనదో కాదో తెలుసు కునేందుకు కొన్ని మార్గాలున్నాయి. దాన్ని బట్టి పట్టు సంగతి ఇట్టే పట్టేయొచ్చు! పట్టుకుంటే పట్టులా ఉండటం అసలైన పట్టు లక్షణం. జోక్ కాదు. నిజంగానే ఇది ఓ పరీక్షే. చేతితో పట్టుకుంటే మెత్తగా, మృదువుగా జారిపోయేలా ఉండటం పట్టు చీరల స్వభావం. చేతి వేళ్ల మధ్య వస్త్రాన్ని ఉంచి కొద్దిగా రుద్దితే వెచ్చదనం రావడం కూడా దీని సహజ గుణం. అలా వేడి రాకుండా ఉంటే అది ఫేక్ సిల్క్. సిసలైన వస్త్రాన్ని కాంతికి లేదా లైట్‌కి ఎదురుగా ఉంచినప్పుడు అది వేరే వర్ణాన్ని ప్రతిబింబిస్తుంది. మనం ఏ కోణంలో చూస్తున్నాం అన్నది లెక్కలేదు. తప్పకుండా సాధారణంగా చూసిన దానికన్నా రెండు వేరు వేరు రంగుల్లో అది కనిపిస్తుంది. అదే ఆర్టిఫీషియల్ పట్టుని చూస్తే ఉన్నది ఉన్నట్టు అదే రంగులో కనిపించడమో లేదా ఇంకా డల్ అవడమో జరుగుతుంది. చేతితో నేసిన పట్టు చీరల జరీని చూసి కూడా అసలా నకిలీనా అన్నది గుర్తు పట్టొచ్చు. వెండి, లేదా బంగారు కోటింగ్ ఉన్న తీగలతో అంచు వస్తుంది. అంతేకాదు, ఆ నేతలో అక్కడక్కడా పోగులు లేవడం కొంచెం నేత మిస్ అవడంలాంటి తేడాలు కూడా ఉంటాయి. చేతితో నేయడం వల్ల అవి ఏర్పడతాయి. ఇక, జరీనేతల లోపలి వైపు వదులుగా దారాలు వేలాడవు. అలా నైలాన్ దారాలు వదులుగా వేలాడుతుంటే అది మంచి పట్టు కాదు. సిల్క్ మార్క్ అన్నది కూడా అసలైన పట్టుచీరను కనుగొనేందుకు మంచి మార్గం. సిల్క్ మార్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి సర్టిఫికెట్ ఉందంటే, ఇక ఆ చీరకు తిరుగు లేనట్టే లెక్క.మన దగ్గర ఉన్న చీరలు నిజమైనవా కావా అన్నది కూడా పరీక్షించుకోవాలంటే, చీర అడుగు భాగం నుంచి చిన్న దారం పోగును తీసి కాల్చి చూస్తే జుట్టు కాలిన వాసన రావడం, బూడిద అవడం జరిగితే అది నిజమైనది. అదే ముద్దలా ముడుచుకుపోయి ప్లాస్టిక్ వాసన వస్తే ఫేకే. అలాగే కాస్త తడి చేసినా పట్టు చీర ఒకలాంటి సువాసన లేదా చెట్టు పుట్టల వాసన వస్తుంది. అదే ఆర్టిఫీషియల్ అయితే రసాయనాలు, ప్లాస్టిక్ వాసన వస్తుంది.

# మూడు మార్గాల్లో సీ ప్లేన్..

కర్నూలు, మే 29: ఏపీలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా సీప్లేన్ సేవలను ప్రారంభించనుంది. దీని ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మొదటి దశలో అమరావతి, తిరువతి, గండికోట నుంచి సేవలు మొదలుకానున్నాయి. ఈసీ ప్లేన్ ప్రయాణంతో పర్యాటక రంగానికి ఊతమిచ్చినట్లు అవుతుంది. తక్కువ ఖర్చుతో మారుమూల ప్రాంతాలకు విమాన సౌకర్యం కలగనుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే ఛాన్స్ ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా విదేశీ పర్యటకులను ఆకట్టుకునే విధంగా ఏపీలో పర్యాటక పాలసీ తెచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. అవి ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలో సీ ప్లేన్ అందుబాటులోకి తీసుకొచ్చే పనిలో పడింది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా విమానాలుగాలిలో ఎగురుతాయి. అయితే ఈ సీ ప్లేన్ లు జలాశయంలో నీటిపై తేలియాడుతూ? ఆపై నింగిలోకి ఎగిరి విహరించేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన సంస్థ దేశవ్యాప్తంగా 56 మార్గాల్లో సీ ప్లేన్ సేవలు అందించేందుకు టెండర్లు పిలిచింది. ఏపీలో 11 ప్రాంతాలను గుర్తించింది. వాటిలో ఎనిమిది ప్రాంతాల నుంచి సేవలు నడిపేందుకు టెక్నో ఫీజుబిలిటీ నివేదిక, డి పి ఆర్ తయారీకి టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో మొదటి దశలో మూడు చోట్ల సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ తొలి విడతకు సంబంధించి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డాం, గండికోట నుంచి సేవలు ప్రారంభించనున్నారు. అమరావతి తో పాటు గండికోట డిపిఆర్ బాధ్యతలను రైట్స్ సంస్థకు అప్పగించారు. తిరుపతి డిపిఆర్ బాధ్యతలను ఫీడ్బ్యాక్ హైవే సంస్థకు అప్పగించారు. ఆసక్తి ఉన్న సంస్థలతో అధికారులు చర్చలు కూడా జరుపుతున్నారు. అయితే మొత్తం 32 మార్గాలలో ఈ సీప్లేన్ రాకపోకలు సాగించేలా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశలో చేపట్టే మూడు మార్గాలకు దగ్గర్లో ఎయిర్పోర్టు ఉండడం విశేషం. సిప్లేన్ సేవలు సాధారణ విమాన సర్వీసులతో కలిపి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. విమాన ఖర్చుల కంటే తక్కువగా టిక్కెట్లు అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గత ఏడాది నవంబర్ 9న విజయవాడలోని పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం వరకు సిప్లేన్ ను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలించిన సంగతి తెలిసిందే. ట్రయల్ రన్ లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రయాణం చేశారు. అది విజయవంతం కావడంతోనే కొత్తగా మూడు మార్గాల్లో సీ ప్లేన్ సేవలు ప్రారంభించేందుకు నిర్ణయించారు.

# గులాబీలో కవిత కలకలం



హైదరాబాద్, మే 29: ఒకే ఒక్క లెటర్..ఆ తర్వాత..మీడియా ముందు స్టేట్‌మెంట్స్. కవిత ఎపిసోడ్ అటు బీఆర్ఎస్‌లో ఇటు తెలంగాణ రాజకీయాల్లో టాక్ ఆఫ్‌ది పాలిటిక్స్‌గా మారింది. ఇదే టైమ్‌లో కవిత..బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్నారని..కేటీఆర్, హరీశ్, సంతోష్‌తో ఆమెకు గ్యాప్ ఉందన్న టాక్ బలంగా వినిపించింది. అంతేకాదు ఆమె కారు దిగి సొంత కుంపటి పెట్టుకుంటారన్న ఊహాగానాలు వినిపించాయి. ఇప్పటికీ ఆ వార్తలు చక్కర్లు కొడుతూనే ఉన్నాయి. కానీ ఇంతలోనే కవిత చిన్న ట్విస్ట్ చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫార్ములా ఈకార్ రేసులో ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై ట్వీట్ చేసి మరోసారి చర్చకు దారి తీశారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే రేవంత్ సర్కార్ కుట్రపూరితంగా కేటీఆర్‌కు నోటీసులిచ్చిందన్నారు. కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు కవిత. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా తట్టుకొని నిలబడ్డ చరిత్ర కేసీఆర్ సైనికులదంటూ ఫైనల్ టచ్ ఇచ్చారామె.కవిత బీఆర్ఎస్‌ను వీడుతారని ప్రచార జరుగుతున్న నేపథ్యంలో..ఆమె కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని ఖండించడం హాట్ టాపిక్ అవుతుంది. ఇంతకీ బీఆర్ఎస్‌లో ఏం జరుగుతుందన్న దానిపై ఆసక్తిరేపుతోంది. అయితే కవిత లెటర్ ఇష్యూపై కేసీఆర్, కేటీఆర్ ఫాంహౌస్‌లో రెండున్నగంటల పాటు చర్చించినట్లు వార్తలు వచ్చాయి. కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లాల్సిన కవిత అర్ధాంతరంగా ఆగిపోయారు. కేటీఆర్, కేసీఆర్ మీటింగ్ తర్వాత ఆమె తన కాళేశ్వరం పర్యటనను క్యాన్సల్ చేసుకోవడం చర్చనీయాంశం అయింది. అయితే కేసీఆర్ సూచనతోనే ఆమె తన టూర్ రద్దు చేసుకున్నారా లేక మీడియా ముందుకు మరోసారి రావడం ఇష్టం లేక ఆమెనే ఆగిపోయారా అన్నది హాట్ టాపిక్‌గా మారింది.మరోవైపు బీఆర్ఎస్ ఎంపీ దామోదర్‌రావు, న్యాయవాది గండ్ర మోహన్ రావు కవితతో భేటీ అయ్యారు. రెండు గంటలకు పైగా ఆమెతో చర్చించారు. అయితే వారిద్దరూ కవితతో ఉన్న సాన్నిహిత్యంతోనే ఆమెను కలిశారు తప్ప..కేసీఆర్, కేటీఆర్‌ల ప్రమేయం ఈ భేటీలో ఏమీ లేదని తెలుస్తోంది. అయితే కవితతో జరిపిన చర్చల సారాంశాన్ని, ఆమె మనోగతాన్ని మాత్రం ఆ తర్వాత గులాబీబాస్‌కు వారు చేరవేశారని అంటున్నారు. అయితే కేసీఆర్ మాత్రం కవిత అంశంపై ఏ మాత్రం తగ్గడం లేదని..ముఖ్యంగా లేఖ ఎలా లీక్ అయిందన్నది గుర్తించే పనిలో ఉన్నారని చర్చ జరుగుతోంది.అయితే తాను పార్టీలో ఎదర్కొన్న ఇబ్బందులు, అవమానాలను కవిత దూతల ముందు ఏకరువు పెట్టినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కేసీఆర్‌కు సన్నిహితంగా ఉండే కొందరి వైఖరి వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారట. అంతే కాకుండా తన తండ్రి కేసీఆర్‌ను కలిసి మిగతా విషయాలు మాట్లాడతానని కవిత చెప్పినట్లు సమాచారం.కేసీఆర్ సమయం ఇస్తే పార్టీలో తన పాత్ర, పదవి, తన వర్గానికి పార్టీ పదవులు వంటి డిమాండ్స్‌ను కేసీఆర్ ముందు ఉంచాలన్న ఆలోచనలో కవిత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే కేసీఆర్ మాత్రం ఇప్పట్లో కవితను కలిసేదే లేదని, ఆమెతో మాట్లాడేదే లేదని తెగేసి చెప్పినట్లు తెలుస్తోంది. ఓ వైపు ఇదంతా జరుగుతుండగానే..సింగరేణిలో కవిత తన సంఘాన్ని ఏర్పాటు చేయడం చర్చకు దారితీస్తోంది. సింగరేణి జాగృతి అనే విభాగాన్ని ఏర్పాటు చేసన్తూ ఎమ్మెల్సీ కవిత నిర్ణయం తీసుకున్నారు.పైగా కార్మికుల సంక్షేమవే లక్ష్యంగా టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామని ఆమె ప్రకటించడం కొసమెరుపు. మరోవైపు కవిత అనుచరులు మాత్రం..తెలంగాణ ఆవిర్భావం అయిన జూన్ 2నే అక్క పార్టీ పెట్టడం ఖాయమని..పార్టీ పేరు ఃఖీూఅని? పూర్తి పేరు తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి అని ప్రచారం చేస్తుండటం కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో కవిత ఎపిసోడ్ ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి మరి.

## రత్నాల చెరువులో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

మంగళగిరి: గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అడిషనల్ బజూ రవికుమార్ పర్యవేక్షణలో నార్త్ జోన్ డిఎస్పి మురళీకృష్ణ మంగళగిరిలోని రత్నాల చెరువులో కార్డన్ సెర్చ్ జరిగింది. 120 మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేసారు. ఇద్దరు రౌడీ షీటర్ లను అదుపులోకి తీసుకున్నారు. సరైన పత్రాలు లేని 85 మోటార్ సైకిల్స్ సీజ్ చేసారు. అసాంఘిక కార్యక్రమాలు ఏమైనా జరుగుతున్నాయని ఆరా తీశారు అడిషనల్ ఎస్పి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రవికుమార్ తో పాటు మంగళగిరి డిఎస్పి మురళీకృష్ణ మంగళగిరి టౌన్ సీఐ వినోద్ కుమార్, తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు , ఎస్ఐ మహేష్, ఎస్ఐ ప్రతాప్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## చేపల పెంపకం పై రైతులకు అవగాహన



మరికల్ : వరి సాగులో చేపల పెంపకంపై రాంకీ ఫౌండేషన్, సూర్యచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటను సాగు చేస్తూ ఎనిమిది గంటల భూమిలో కొర్రమీను సాగు చేసే విధానంపై రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఒక్క యూనిట్ ధర రూ.4.5 లక్షలు పెట్టుబడితో కొర్రమీను సాగు చేయవచ్చని, పీఎంఈజీవై పథకం ద్వారా రైతులకు 35 శాతం సబ్సిడీ వర్తిస్తుందని బ్యాంకు మేనేజర్లు వివరించారు. చేపల పెంపకం ద్వారా ఆదాయంతో పాటు వరి పంటకు నత్రజని కాల్షియం అందడంతో భూమి సారవంతంగా మారుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలు, రైతులు చేపల పెంపకం పై ఆసక్తి ఉంటే వెంటనే చేపల పెంపకం యూనిట్లకు బ్యాంక్ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెహమాన్, రాంకీ ఫౌండేషన్ అధికారి మహేందర్, సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ సూర్య మోహన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరన్న, రైతులు పాల్గొన్నారు.

# కోట ఆత్మహత్యల రహస్యం ఛేదించేదెవరు?





విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్ వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్‌కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. ఇటీవలే కోట ఆత్మహత్యలపై సుప్రీం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. కోటలోనే ఎందుకు ఎక్కువగా ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నది భేతాళ కథల్లా మారింది. ఇప్పటి వరకు అక్కడ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో గుర్తించడం లేదు. గతంలో ఐఐటిల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. తరవాత మన తెలుగు రాష్ట్రాల్లో నారాయణ, చైతన్య కాలేజీల్లో చదువుకునే వారిలో ఆత్మహత్యలు కనిపించేవి. ఇప్పటికీ ఈ రెండు కాలేజీల్లో ఐఐట కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అడపాదడపా ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఉన్నత విద్యావంతులు కావమెలా ఉన్నా అసలు ప్రాణాలు తీసుకుంటున్న విద్యార్థులతో తల్లిదండ్రులు గుండెశోకంతో తల్లడిల్లుతున్నారు.దేశంలో రాజస్థాన్ కోటా నీట్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చేందుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ప్రచారంలో ఉంది. ఇక్కడ కోచింగ్ తీసుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయని అనేక మంది భావిస్తుంటారు. ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో కోచింగ్ కోసం వచ్చిన విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగించేదిగా ఉంది. గతంలో ఇదే విషయంలో సుప్రీంకోర్టు సైతం అక్కడి రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించింది. ఈ సంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. ఈ విషయంలో కోటా ఎస్పీకి కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరో 18 ఏళ్ల విద్యార్థిని సూసైడ్ చేసుకుంది. జమ్మూ కశ్మీర్ నివాసి అయిన విద్యార్థిని జీషాన్ నీట్ కోసం ప్రిపేర్ అయ్యేందుకు నెల రోజుల క్రితం కోటాకు వచ్చారని మహావీర్ నగర్ పోలీస్ స్టేషన్ అధికారి ఒకరు తెలిపారు. ఆ విద్యార్థిని మహావీర్ నగర్ ప్రతాప్ కూడలి వెనుక అద్దె ఇంట్లో ఉండేది. ఈ క్రమంలోనే అద్దె ఇంట్లోని ఒక గదిలో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో పోలీసులు ఆ విద్యార్థిని గురించి, ఆమె పరిచయస్తులు, స్నేహితుల గురించి సమాచారాన్ని సేకరిస్తున్నా రు. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఆ విద్యార్థిని చివరగా జమ్మూ కశ్మీర్‌లో బుర్హాన్ అనే వ్యక్తితో మాట్లాడుతున్నట్లు చెప్పారు. మాట్లాడుతూనే ఆ విద్యార్థిని తన గదికి వెళ్లిందన్నారు.

ఆ క్రమంలో బుర్హాన్ తన ఫోన్ డిస్‌కనెక్ట్ చేసి, కోటాలో తనకు తెలిసిన ఒక అమ్మాయికి సమాచారం ఇచ్చి, జీషాన్ దగ్గరకు వెళ్ళమని అడిగినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ పరిచయస్థురా లైన అమ్మాయి ఆమె ఇంటికి చేరుకునేసరికి, గది గేటు లోపలి నుం చి మూసి ఉంది. ఆ తరువాత, సమీప ప్రాంతాల వారికి విషయం తెలిపి గది డోర్ కట్టర్‌తో కత్తిరించగా, విద్యార్థిని లోపల ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకున్న గదిలో ఉరిని నిరోధించే ఫ్యాన్స్ లేవని పోలీసులు చెబుతున్నారు. ఘటనా స్థలంలో పోలీసులకు ఎలాంటి సూసైడ్ నోట్ దొరకలేదు. ఈ ఆత్మహత్యపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే కోటాలో ఫ్యాన్ సూసైడ్ మరణాలను నిరోధించేందుకు ఆ ప్రాంతాల్లోని హాస్టళ్లు సహా విద్యార్థులకు అద్దెకు ఇచ్చే గదుల్లో స్ప్రింగ్‌తో వేలాడే ఫ్యాన్లను అమర్చాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించకపోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతోపాటు గతంలో నీట్ కోచింగ్ సమయంలో తక్కువ మార్కులు వచ్చిన వారిపై కూడా ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకున్న కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఈ దిశగా పోలీసులు కూడా పెద్దగా దర్యాప్తు చేపట్టడం లేదు. సుప్రీం ఆదేశాలతో కదులుతారా లేదా అన్నది కూడా అనుమానవే. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరు శాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. పోటీ ప్రపంచపు తూకపు రాళ్లలో ఒక్క గ్రాము అటు ఇటూ అయినా విద్యార్థులు బలవన్మరణా లకు పాల్పడుతున్నారు. కోటలోనే కాదు ఇంటర్, టెన్త్ ఫలితాలు తమకు అనుకూలంగా రాకున్నా విద్యార్థులు ఆత్మహత్యలకు తెగిస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక పోతున్నారు. ఇకపోతే ఎపిలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల తరువాత నలుగురు, ఇంటర్మీడియట్ ఫలితాల తరువాత ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు వచ్చిన వార్తలే నిదర్శనం. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక విద్యార్థి బలవన్మరణం పాలవుతున్నాడు. వీరిలో అత్యధికులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు చెందిన వారేనన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పోటీ ప్రపంచంలో విద్య, వైద్యం, గౌరవప్రదమైన జీవితం వంటి కనీస అవసరాలు సామాన్యులకు ఎండమావులుగా మారుతున్నాయి. వాటి కోసమే తల్లిదండ్రులు తమ చిన్నారులను పరీక్షల, ర్యాంకుల ఎడారుల్లో పరుగులు పెట్టిస్తున్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు , అధ్యాపకులదీ ఇదే స్థితి. ఎప్పటికప్పుడు కొత్త ర్యాంకర్లను ఉత్పత్తి చేయకుంటే వేలాడుతున్న కత్తి వారి మెడమీద పడటం ఖాయం! ఈ భయోత్పాత స్థితే అభం, శుభం తెలియని పసిపిల్లలకు మరణశాసన మౌతోంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవాలి. వాటిని ప్రాథమిక హక్కులుగా మార్చాలి. తమకు నచ్చిన అంశంపై విద్యార్థులు దృష్టి సారించాలి. పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలి. అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్య! ఆ బాధ్యతను అవి నెరవేర్చకుంటే నిలదీయాలి. పోటీలు పడే విద్యను దూరం చేయాలి. మంచి వాతావరణంలో పాఠాలు నేర్పే ప్రయత్నాలు మొదలవ్వాలి. అప్పుడే విద్యారంగం బాగు పడుతుంది. అలాగే ఆత్మహత్యల నిరోధం తగ్గుతుంది. వారిలో ఆత్మస్థయిర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడేయాలి.

## నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చక్రధర నరసింహారావు



నల్లగొండ రూరల్, మే 29 : జూన్ 21 వరకు కొనసాగే 11వ యోగా మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయుష్ డిపార్ట్‌మెంట్ హెూమియో సీనియర్ మెడికల్ ఆఫీసర్ చక్రధర నరసింహారావు అన్నారు. ప్రపంచ యోగా మాస ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం నల్లగొండలోని అవుట్ డోర్ స్టేడియంలో క్రికెట్ క్రీడాకారులకు నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్య యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, ఆనందం లభిస్తుందని తెలిపారు. యోగాతో మానసిక, శారీరక రోగాలను దూరం చేసుకోవచ్చన్నారు. కావునా అందరూ ప్రతినిత్యం యోగా సాధన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.కళ్యాణ్, యోగా ఇన్‌స్ట్రక్టర్లు సింగం ప్రవీణ్ యాదవ్, కోమల, జ్యోతి, ఫార్మసిస్ట్ చంద్రయ్య, చంద్రమౌళి, క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అమీన్ బాబా, కోచ్ బుచ్చిబాబు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల బాదుడు




రాష్ట్రంలో కూటమి పాలనకు సంవత్సరం పూర్తయి తొలి వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది. 123 నగరాలు, పట్టణాల్లోని కోటి 50 లక్షల మంది ప్రజలకు రూ.784 కోట్ల ఇంటి పన్నుల పెంపుతో వార్షికోత్సవ 'కానుక'ను పాలకులు అందిస్తున్నారు. ఈ ఏప్రిల్ నుండి గుట్టుచప్పుడు కాకుండా 15 శాతం (రూ.320 కోట్లు) ఇంటి పన్ను (ఆస్తి పన్ను) పెంచేశారు. మళ్లీ మొత్తం 40 లక్షల ఇళ్లు, కట్టడాలకు కొలతలు వేసి మరో 20 శాతం (రూ.464 కోట్లు) పన్నులు పెంచడానికి ఆగమేఘాలపై సర్వే చేస్తున్నారు. మొత్తం కలిపి 35 శాతం (రూ.784 కోట్లు) భారం పట్టణ ప్రజల నెత్తిన పడుతుంది. ఈ పన్ను భారం రూ.1500 కోట్ల వరకు పెరిగే ప్రమాదం ఉంది. విశాఖలో రూ.112 కోట్లు, విజయవాడలో రూ.40 కోట్లు, తిరుపతిలో రూ.18 కోట్లు ఇలా 123 పట్టణాల వారీగా పన్నుల పెంపుకు ముందస్తుగానే లక్ష్యాలు నిర్ణయించి ఆదేశాలు పంపారు.కేంద్రం షరతులు.. రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు: గతంలో పట్టణాలలో అద్దె విలువను బట్టి ఇంటి పన్ను వేసేవారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పెంచేవారు. కేంద్రంలోని బిజెపి, మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో రాష్ట్రాలకు రుణ పరిమితిని పెంచడానికి షరతులు విధించింది. పట్టణ సంస్కరణల ముసుగులో అద్దె విలువ కాకుండా ఆస్తి విలువ (భూమి, కట్టడం మొత్తం విలువ) ఆధారంగా ఆస్తి పన్ను (ఇంటి పన్ను) విధించాలని ఆదేశాలు ఇచ్చారు. నాటి వైసిపి ప్రభుత్వం అప్పుల కోసం లొంగిపోయి ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని అంగీకరించింది. 2020లో తొలుత ఆర్డినెన్స్, ఆ తర్వాత చట్టం, ఆపై జీవోలు (నెంబర్ 198) విడుదల చేసింది. భారీగా పన్నులు పెరగనున్నందున జనం, సంఘాలు, సిపిఎం ఆందోళనలు చేశాయి. ప్రజల కళ్ళు కప్పటానికి వైసిపి సర్కార్ ప్రతి సంవత్సరం 15 శాతం మించి పన్ను పెంచబోమని నమ్మబలికింది. కొన్ని ఆదేశాలు ఇచ్చారు. ఆస్తి విలువ ఆధారిత విధానాన్ని మాత్రం రద్దు చేయడానికి మొండిగా నిరాకరించింది.

ఈ విధానం ప్రకారం ఆస్తి విలువపై నివాస గృహాలకు ప్రతి సంవత్సరం 0.1 నుండి 0.5 శాతం వరకు, నివాసం కాని ఇతర నిర్మాణాలపై (వ్యాపార, ఇతర సంస్థలు) 0.2 నుండి 2 శాతం వరకు, ఖాళీ స్థలాలపై 0.25 నుండి 0.5 శాతం వరకు పన్ను విధిస్తారు. ప్రభుత్వాలు ఆదాయం కోసం ప్రతి సంవత్సరం అధికారయుతంగా భూములు, కట్టడాల విలువను ఇష్టం వచ్చినట్లు పెంచుతాయి. ఈ విధానంతో ప్రతి సంవత్సరం శాశ్వతంగా పన్నులు పెరుగుతూనే ఉంటాయి. గతంలో అద్దె విలువ ఆధారంగా వేసే పన్నులకు, ఆస్తి విలువ ఆధారంగా వేసే పన్నులకు భారీ తేడా ఉంటున్నది. 2021 నుండి 5 సంవత్సరాలలో ఇంటి పన్ను రాష్ట్రంలో సంవత్సరానికి రూ.1188 కోట్ల నుండి రూ. 2137 కోట్లకు పెరిగిపోయింది. దాదాపు ప్రతి సంవత్సరం రూ.948 కోట్ల అధికంగా పన్ను భారం పడుతున్నది.మాట తప్పిన కూటమి: ఎన్నికల సమయంలో తెలుగుదేశం, కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, ఇంటి పన్ను భారాలు వేయబోమని హామీ ఇచ్చాయి. మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15 శాతం ఇంటి పన్ను పెరిగింది. మళ్లీ 2025 ఏప్రిల్ నుండి ప్రజల కళ్ళు కప్పి 15 శాతం పెంచేశారు. ఇంతటితో ఆగకుండా ఇప్పుడు మళ్లీ సర్వే ప్రారంభించి, 20 శాతం తగ్గకుండా పన్నులు పెంచాలని ఈ నెల 14వ తేదీన రాతపూర్వకంగా మున్సిపల్ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పన్నులు లేని ఇళ్లకు పన్ను వేస్తామని, పన్నులలో తేడాలు సరిచేస్తామని ప్రభుత్వం నమ్మబలుకుతున్నది. పన్ను లేని ఇళ్లకు పన్ను వేయటానికి అన్ని ఇళ్లకూ ఎందుకు సర్వే చేయాలి? కొలతలు వెయ్యాలి? సర్వే చేయకుండానే ఏ మున్సిపాలిటీలో, ఎంత పన్ను పెంచాలో ముందుగానే కోటాలు ఎందుకు ఇచ్చారు? దీనినిబట్టి ఏదో ఒక వంకతో పన్నులు పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వే చేస్తున్నదని అర్థమవుతున్నది. అధికారులు ప్రతి ఇంటికి వస్తున్నారు. సర్వే చేస్తున్నారు. కొలతలు వేస్తున్నారు. ఇంటిలో అదనపు గది కట్టినా, బాత్రూమ్ కట్టుకున్నా, అదనపు అంతస్తు నిర్మించుకున్నా, వరండా రేకుల షెడ్డు వేసుకున్నా, చిరు వ్యాపారం పెట్టుకున్నా%ఔ%ఒక్క గజం కట్టడం పెరిగినా దీనిని అదనపు కట్టడంగా, వినియోగ మార్పిడిగా గుర్తించి మొత్తం పన్ను మార్చేస్తారు. కొత్త పన్నుగా పరిగణి స్తారు. గతంలో ఉన్న పన్నుపై 15 శాతం మించి పన్ను పెంచకూడదనే నిబంధనను పక్కన పెట్టేస్తారు. మొత్తం ఆస్తి విలువ ఆధారంగా మొత్తం విస్తీర్ణానికి పన్ను వేస్తారు. దీనివలన పాత పన్నులతో సంబంధం లేకుండా అడ్డగోలుగా పెరిగే ప్రమాదం ఉంది.

పాత ఇళ్లకు ప్లాన్లు లేవు. చిన్న ఇళ్లకు ప్లాన్లు ఉండవు. ప్లాన్ తీసుకుని ఇల్లు నిర్మించుకున్నా, చిన్న మార్పులు ఉంటాయి. అదనపు గదులు కట్టుకుంటారు. అధికారుల సర్వేలో ప్లాన్ లేనివి, ప్లాన్‌లో లేకుండా అదనంగా కట్టినవి గుర్తించి, వాటిని అక్రమ కట్టడాలుగా ముద్ర వేస్తారు. పది శాతం లోపు ప్లాన్‌కి మించి నిర్మాణాలు ఉంటే 25 శాతం వరకు, 10 శాతం మించిన అదనపు కట్టడం ఉంటే 50 శాతం వరకు, మొత్తం అంతస్తుకు ప్లాను లేకపోతే 100 శాతం వరకు పెనాల్టీ విధించడానికి సిద్ధమవుతున్నారు. ఇది ఒక్క సంవత్సరం కాదు. ప్రతి సంవత్సరం ఇంటి పన్నుతో పాటు కలిపి దీనిని అదనంగా వసూలు చేస్తారు. మరోవైపు పలు చోట్ల దశాబ్దాల నుండి పేదలు ప్రభుత్వ స్థలాలలో ఇళ్ళు వేసుకుని జీవిస్తున్నారు. వారికి పట్టాలు ఉండవు. ప్లాన్లు ఇవ్వరు. ఇప్పుడు మొత్తం ఆ ఇళ్ళు అన్నింటిని అక్రమ కట్టడాలుగా పరిగణిస్తారు. వారందరికీ ఇంటి పన్నుతో పాటు 100 శాతం ప్రతి సంవత్సరం పెనాల్టీ వసూలు చేస్తారు. అప్పులు చేసి స్థలాలు కొని, ఇళ్ళు కట్టుకున్న పేద, మధ్యతరగతి ప్రజలపై పన్నులు పెంచి, పెనాల్టీలు వేసి శిక్షించడం తగునా? పలు గ్రామాలను మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేశారు. దీనితో పంచాయితీలలో కంటే అధికంగా పన్నులు పెరిగి విలీన గ్రామాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ ఇళ్లకు అత్యధిక భాగం ప్లాన్లు ఉండవు. ఇప్పుడు వాటిని అనధికార కట్టడాలుగా గుర్తిస్తే, విలీన ప్రాంతాలలో ప్రతి ఒక్కరి పైన 100 శాతం పైన పెనాల్టీ పడే ప్రమాదం ఉంది. ఇంటి పన్నుపై అదనంగా 8 శాతం గ్రంథాలయ సెస్ వసూలు చేస్తున్నారు. ఇంటి పన్ను పెరగగానే గ్రంథాలయ సెస్ పెరుగుతుంది. ఇంటి పన్నుపై సంవత్సరం పూర్తి కాకుండానే, రెండు నెలల నుండే 24 శాతం వడ్డీ వసూలు చేయటం దుర్మార్గం. పన్ను సకాలంలో చెల్లించలే దని మంచినీటి కనెక్షన్లు తొలగిస్తున్నారు ఇళ్లకు సీళ్లు వేస్తున్నారు. వ్యాపార సరుకులుగా పౌర సదుపాయాలు: ఇంటి పన్నులో సగభాగం జనరల్ పన్ను కాగా, మిగిలిన సగ భాగం మంచినీరు, డ్రైనేజీ, వీధిలైట్లు, పారిశు ధ్య నిర్వహణ పన్నుగా ఉంటుంది. ఒకవైపున ఇంటి పన్నులో భాగంగా ఇవన్నీ వసూలు చేస్తూనే మరోవైపు మంచినీటి చార్జీలు, భూగర్భ డ్రైనేజీ చార్జీలు వసూలు చేయటం మరో మోసం. పేదలకు మంచినీటి కనెక్షన్లు ఉచితమని, 200 రూపాయలకే కనెక్షన్లని నమ్మించి ఇచ్చారు. ఇప్పుడు ప్రతి నెలా రూ.100 నుండి రూ.400 వరకు నీటి చార్జీలు పట్టణాల్లో వసూలు చేస్తున్నారు (గుంతకల్లు పట్టణంలో రేకుల షెడ్డు వేసుకున్న నిరుపేద ఇంటికి సంవత్సరానికి రూ.54 ఇంటి పన్ను కాగా, రూ.1344 మంచినీటి చార్జీ). కొన్ని నగరాలలో ఇంటి పన్ను ఆధారంగా నీటి చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇంటి పన్ను పెరిగితే మళ్లీ మంచి నీటి చార్జీలు పెరుగుతాయి. సంస్కరణలలో భాగంగా నీటి మీటర్లు పెట్టడానికి రంగం సిద్ధమవుతోంది. ఇక లీటర్ల చొప్పున నీరు కొనుక్కోవాల్సిందే. భూగర్భ డ్రైనేజీ సదుపాయం ఉన్న ప్రాంతాలలో ఇళ్లల్లో మరుగుదొడ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి వాటి ఆధారంగా డ్రైనేజీ చార్జీలు వసూలు చేయటం దారుణం. మంచినీటి కనెక్షన్లకు, డ్రైనేజీ కనెక్షన్లకు ముందుగా డొనేషన్ల పేరుతోనూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. వ్యాపారుల దగ్గర ట్రేడ్ లైసెన్సుల వసూళ్లకు అడ్డు అదుపు లేదు. పార్కుల్లో ప్రవేశానికి ఫీజులు నిర్ణయిస్తున్నారు. ఇలా ప్రతి పనికి రేటు కట్టి మరీ యూజర్ చార్జీలు, పన్నులు, ఫీజులు వసూలు చేయటం సర్వసాధారణంగా మారిపోయింది. ప్రభుత్వాలు, మున్సిపాలిటీలు మంచినీరు, డ్రైనేజీ, ప్రజారోగ్యం తదితర పౌర సదుపాయాల కల్పన, నిర్వహణను పూర్తిగా విస్మరించాయి. ప్రభుత్వం, మున్సిపల్ మంత్రి పట్టణాల అభివృద్ధినీ పట్టించుకోవటం లేదు. కానీ ఖజానా నింపుకోవటానికి, యుద్ధ ప్రాతిపదికపై జూన్ నెలాఖరు లోపల సర్వేలు పూర్తి చేయాలని, పన్నులు పెంచాలని ఆదేశాలు ఇచ్చారు. చట్ట ప్రకారం మున్సిపాలిటీలలో ఎన్నికైన కౌన్సిళ్లకు సంబంధం లేకుండా పన్నులు పెంచకూడదు. కానీ ప్రభుత్వాలు పైనుండి ఆదేశాలిస్తూ స్థానిక సంస్థలను లెక్క చేయకుండా పన్నులు పెంచడం నిరంకుశత్వం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను సేవా సంస్థలుగా కాకుండా వ్యాపార సంస్థలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చేశాయి. ప్రజలపై నిరంతరం పన్నులు పెంచి స్థానిక సంస్థలు నడుపుకోవాలని ఆదేశిస్తున్నారు. దీనిలో భాగంగానే ఇంటి పన్ను ప్రతి సంవత్సరం ఆస్తి విలువ ఆధారంగా పెంచే విధానాలను తెచ్చారు. మంచినీరు, డ్రైనేజీని వ్యాపార సదుపాయాలుగా మార్చేశారు. ప్రజల ఆందోళన ఫలితంగా చెత్త పన్ను రద్దు చేశారు. కానీ దొడ్డిదారిన ఇంటి పన్ను పెంచి అంతకు మించిన భారాన్ని ప్రజలపై కూటమి ప్రభుత్వం వేయటం మోసపూరితం. మరోవైపు అదాని ఇతర కార్పొరేట్ కంపెనీల పోర్టులు, పరిశ్రమలు, స్టార్ హోటళ్లు, సంస్థలకు ఆస్తి పన్ను చెల్లించకుండా మినహాయింపులు ఇస్తున్నారు. కొత్తగా బడా పరిశ్రమలు పెడితే వారికి పన్నుల రాయితీలని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. 40 చదరపు గజాల లోపు ఉన్న పేదల ఇళ్లకు రూ.50 మాత్రమే పన్ను విధించాలని నిబంధనలు ఉన్నా, దానిని సక్రమంగా అమలు చేయడం లేదు. బడా కంపెనీలకు రాయితీలు, పేద, మధ్య తరగతికి పన్నుల భారాలు ప్రభుత్వాల విధానంగా మారిపోయింది.

అందరిదీ ఒకటే దారి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక సంస్కరణలను బలపరచటంలో, అమలు చేయడంలో టిడిపి, జనసేన, వైసిపి అందరిదీ ఒకటేదారి. ఎవరు ప్రభుత్వంలో ఉంటే వారు ప్రజావ్యతిరేక సంస్కరణలను అమలు చేస్తూ ప్రజలపై భారాలు పెంచుతున్నారు. వైసిపి దారిలోనే కూటమి ప్రభుత్వం నడుస్తోంది.ఈ స్థితిలో ప్రజలు, పౌర సంఘాలు అప్రమత్తంగా ఉండి ఈ విధానా లను తిప్పి కొట్టాలి. తక్షణం ఇంటి పన్నుల పెంపు కోసం నిర్వహిస్తున్న సర్వేని నిలిపివేయాలి. ఇప్పటికే పెంచిన 15 శాతం ఇంటి పన్ను రద్దు చేయాలి. ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం రద్దు చేయాలి. చట్టాన్ని, జీవోలను ఉపసంహరించాలి. మంచినీరు, డ్రైనేజీ చార్జీలను హేతుబద్ధం చేయాలి. పేదలకు ఉచితంగా మంచినీరు అందించాలి. నీటి మీటర్లు ఆపాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లలో స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వాలి. పెండింగ్‌లో ఉన్న గ్రాంట్లు మంజూరు చేయాలి. ఇంటి పన్ను పెంపుపై పౌర, ప్రజా సంఘాలు ఉమ్మడిగా ప్రభుత్వంపై, అధికార ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తేవాలి. క్షేత్ర స్థాయి నుండి ఉద్యమాలకు సిద్ధం కావాలి.

# పారిశ్రామికోత్పత్తి వెలవెల



**- ఏప్రిల్‌లో 2.7 శాతానికి పరిమితం**

**- ఎనిమిది నెలల కనిష్టానికి పతనం**

**- తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల పేలవం**

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ సన్నగిల్లుతోంది. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) వృద్ధి 2.7 శాతానికి పతనమయ్యింది. ఇది ఎనిమిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళ నకరం. గతేడాది ఇదే నెలలో ఐఐపి వృద్ధి 5.2 శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే దాదాపు సగం మేర పతనమయ్యిందని శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన అధి కారిక గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్ఎస్ఒ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన నెలలో తయారీ రంగం వృద్ధి 3.4 శాతానికి పరిమితమయ్యిం ది. ఈ రంగం 2024 ఇదే నెలలో 4.2 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.8 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన నెలలో 0.2 శాతానికి క్షీణించింది. మరోవైపు విద్యుత్ రంగం ఉత్పత్తి 1 శాతం మాత్రమే పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 10.2 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 20.3 శాతం వృద్ధిని కనబర్చింది. ఇది ఇంతక్రితం

ఏడాది ఇదే నెలలో 2.8 శాతంగా ఉంది. గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 1.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.5 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.5 శాతంగా ఉండగా.. 2025 ఏప్రిల్‌లో 4 శాతానికి పడిపోయింది. గడిచిన ఫిబ్రవరిలో ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 0.4 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 7 శాతంగా నమోదయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## దంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం కోసం ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

కరీంనగర్ మే 29: కోతిరాంపూర్లో గత కొంత కాలంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ సమీక్ష సమావేశానికి వచ్చిన గౌరవ మంత్రులను కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు లను స్పోర్ట్స్ స్కూల్ హెలిపాడ్ గ్రౌండ్ లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టేల



భూమయ్య, బత్తిని కన్నయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఆది జలపతి గంట వాసుదేవుని పట్నం తిరుపతి గాండ్ల వ్యాధి కొంకటి హరీష్ మూల వినయ్ గౌడ్, రమా బత్తిని చంద్రయ్య గౌడ్ ఉన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న గుర్తింపు యూనియన్లు

**టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి**

కమాన్ పూర్ మే 29: సింగరేణి సంస్థలో గెలిచిన యూనియన్లు హామీలు నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కక్ష సాధింపులకే పరిమితమైన యాని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జి 3 ఒసిపి 2 గేట్ మిటింగ్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికలలో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని, విమరార్శించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లో పలుపురు చేరగా వారందరికీ యూనియన్ కండువాలు కప్పి సాధారంగా యూనియన్ లోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా రాజి రెడ్డి మాట్లాడుతూ ఇతర సంఘాలుకు సాధ్యం కాని ఎన్నో హక్కులను తాము సాదించామని తెలిపారు. మహిళలకు ఉద్యోగాలు, రూ.10లక్షల ఇంటి రుణం,



తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 16 శాతం నుంచి 32 శాతంవరకు లాభాల వాటా ,క్వాటర్లకు ఏసీ సదుపాయం, 1% ఎలక్ట్రికల్ చార్జెస్ మినహాయింపు లాంటివి ఎన్నింటినో సాదించినట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో యూనియన్ ఆర్ జి త్రీ ఏపీఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంభయ్య , దేవ శ్రీనివాస్, అన్ని విభాగాల కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


## రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం కట్టుబడి ఉంది

**వరి సహా 14 ఖరీఫ్ పంటల కనీస**

**మద్దతు ధర పెంపు రైతులకు గుడ్ న్యూస్ లాంటిది**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

కరీంనగర్ మే 29: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూ వస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం



చేశారు. వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150,రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.